www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -184 సోమవారం 6 అక్టోబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ఆల్ రౌండ్ షో

## పాక్ ను మహిళలూ మట్టికరిపించారు

మహిళల వరల్డ్ కప్: ఆల్ రౌండ్ షోతో పాకిస్థాన్ ను మట్టికరిపించిన భారత్

మహిళల ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం

88 పరుగుల భారీ తేడాతో గెలుపొందిన టీమిండియా

భారత్ తరపున హర్లీన్ డియోల్ టాప్ స్కోరర్

మూడేసి వికెట్లతో చెలరేగిన క్రాంతి గౌడ్, దీప్తి శర్మ

పాక్ బ్యాటర్ సిద్రా అమీన్ ఒంటరి పోరాటం వృథా



# బిసి రిజర్వేషన్ల పిటిషన్

# నేడు సుప్రీంలో విచారణ..

## న్యాయ పోరాటంతో సాధించుకుందాం

సాధ్యం కాకపోతే పార్టీ తరపున రిజర్వేషన్లు సిఎం రేవంత్ రెడ్డి, మీనాక్షి, పిసిసి చీఫ్ నిర్ణయం

ఢిల్లీకి వెళ్ళిన డిప్యూటీ సిఎం, మంత్రులు పొన్నం, వాకిటి



**హైదరాబాద్: ప్రజావినికిడి,**
బిసి రిజర్వేషన్లను ఛాలెంజ్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టు సోమవారం విచారణ చేపట్టనున్నది. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉండగా, రిజర్వేషన్లను ఛాలెంజ్ చేస్తూ ఒకవైపు హైకోర్టులో, మరోవైపు సుప్రీం కోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో కాంగ్రెస్ పార్టీలోనే కాదు అన్ని పార్టీల్లోనూ, బిసి సంఘాల్లోనూ, అన్ని కులాల్లోనూ ఉత్కంఠత నెలకొంది. సోమవారం సుప్రీం కోర్టులో విచారణ జరగనున్న నేపథ్యంలో రిజర్వేషన్ల అంశంపై న్యాయకోవిదులతో చర్చించి, వారికి అవసరమైన సమాచారం ఇచ్చేందుకు వీలుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఆదివారం ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.


మరిన్ని కనుగొనండి బీమా పాలసీలు ఆన్‌లైన్ పండుగ షాపింగ్ ఆఫర్లు పెట్టుబడి సలహా సేవలు జిల్లా వార్తల సేవలు వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకం తెలంగాణ పర్యాటక ప్యాకేజీలు సినిమా టిక్కెట్లు ఆన్‌లైన్ ఈ-పేపర్ చందా ఆఫ్ బీట్ సేవలు క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లు

ఇదిలాఉండగా ఆదివారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు సమావేశమై చర్చించారు. రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రజలకు తెలియజేసేందుకు మీరు వెంటనే ఢిల్లీకి వెళ్ళి ప్రభుత్వం తరపున వాదించనున్న న్యాయవాదులతో సమావేశం కావాలని, వారికి అవసరమైన సమాచారం ఇచ్చేందుకు వీలుగా అందుబాటులో **మిగతాది 2లో...**

## బలగాల ఉపసంహరణకు

# ఇజ్రాయెల్ ఓకే..

- హమాస్ అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ: ట్రంప్




# దగ్గు మందు వాడకంపై రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు

మధ్యప్రదేశ్‌లో చిన్నారుల మృతితో దగ్గు మందులపై కలకలం

'కోల్డ్రిఫ్' అనే సిరప్‌లో ప్రమాదకర రసాయనం గుర్తింపు

తమిళనాడులోని తయారీ యూనిట్ లైసెన్సు రద్దుకు సిఫార్సు

అనవసరంగా దగ్గు మందులు వాడొద్దని రాష్ట్రాలకు సూచన

అన్ని రాష్ట్రాలతో కేంద్ర ఆరోగ్య శాఖ ఉన్నత స్థాయి సమావేశం

చాలా దగ్గులు వాటంతట అవే తగ్గుతాయని వెల్లడి



**అక్టోబర్ 5,ప్రజావినికిడి,**
దేశవ్యాప్తంగా పిల్లలకు వాడే దగ్గు మందుల నాణ్యత, వినియోగంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పిల్లలకు దగ్గు మందులను విచక్షణారహితంగా వాడొద్దని, ఈ విషయంలో కఠిన నిబంధనలు పాటించాలని **మిగతాది 2లో...**

## కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా

# జాగ్రత్త..

- హరీశ్‌రావు వార్నింగ్



**హైదరాబాద్ అక్టోబర్ 5,ప్రజావినికిడి,** ఎవరెవరు అధికారులు పోలీసోళ్లు ఇబ్బంది పెట్టిర్రో వాళ్ళందరి సంగతి చెబుతామని హరీశ్‌రావు హెచ్చరించారు. పోలీసులు, అధికారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోయిన పదేళ్లు ఊకున్నాం.. ఈసారి అట్లుండదని అన్నారు.ఈసారి అభివృద్ధి చేస్తాం.. ఎక్స్‌ట్రాలు చేసిన అధికారులకు వడ్డీతో సహా చెల్లిస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన వాళ్లను అరెస్టు చేస్తున్నారని.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా జాగ్రత్త అని వార్నింగ్ ఇచ్చారు.ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి మాజీ మంత్రి



# ప్రతి 3 బాటిళ్లలో ఒకటి కల్తీ మందే..

## - వైఎస్ జగన్ సంచలన ఆరోపణలు

**అమరావతి అక్టోబర్ 5,ప్రజావినికిడి,:** ఏపీలో కల్తీ లిక్కర్‌పై సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిప్పులు కురిపించారు. చంద్రబాబు గారూ.. మద్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన మీరు, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నట్టున్నారని విమర్శించారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో మీ పార్టీ నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సప్లై చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకాని, లిక్కర్ సిండికేట్లతో, నకిలీ మద్యం తయారీల ద్వారా, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మీ పార్టీ నాయకులు గడించిన అక్రమ సంపాదనను పైనుంచి కిందివరకూ వీరంతా పంచుకుంటున్నారని విమర్శించారు. వ్యవస్థీకృతంగా ఈ దందా కొనసాగుతోందని

# విజయ్ ప్రచార రథం సీజ్ చేసిన పోలీసులు..



**హైదరాబాద్: అక్టోబర్ 5,ప్రజావినికిడి,** ఇటీవల తమిళనాడులోని కరూర్ ప్రాంతంలో ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్ నిర్వహించిన సభలో జరిగిన తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో 41 మంది మరణించగా, 80 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తమ

# తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసీ: కేటీఆర్



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# దగ్గు మందు వాడకంపై రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు

అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. చాలా వరకు దగ్గులు వాటంతట అవే తగ్గిపోతాయని, వాటికి మందులు అవసరం లేదని స్పష్టం చేసింది.

మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారా జిల్లాలో కలుషిత దగ్గు మందు కారణంగా కొందరు చిన్నారులు మరణించారన్న వార్తల నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ ఈ చర్యలు చేపట్టింది. ఈ ఘటనపై కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా ఆదేశాలతో ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నిపుణుల బృందం ఛింద్వారాలో పర్యటించి మరణాలకు గల కారణాలపై విశ్లేషణ జరిపింది. చిన్నారులు వాడిన 19 రకాల మందుల శాంపిళ్లను సేకరించి పరీక్షించగా, 'కోల్డ్రిఫ్' అనే దగ్గు సిరప్‌లో డైఇథైలిన్ గ్లైకాల్ (%ణజు+%) అనే ప్రమాదకర రసాయనం పరిమితికి మించి ఉన్నట్లు తేలింది. ఈ సిరప్‌ను తమిళనాడులోని కాంచీపురంలో ఉన్న ఒక యూనిట్‌లో తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల అనంతరం, ఆ తయారీ యూనిట్ లైసెన్సును రద్దు చేయాలని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (%జణూజూ%) సిఫార్సు చేసింది. అంతేకాకుండా, సంబంధిత కంపెనీపై క్రిమినల్ చర్యలు కూడా ప్రారంభించినట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ సందర్భంగా, ఔషధ తయారీ కంపెనీలన్నీ సవరించిన షెడ్యూల్ 'ఎం' నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆరోగ్య కార్యదర్శి నొక్కిచెప్పారు. పిల్లల విషయంలో దగ్గు మందుల వాడకాన్ని తగ్గించేలా చూడాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్రాలకు సూచించారు. ఆరోగ్యానికి సంబంధించిన అసాధారణ సంఘటనలపై నిఘా పెంచాలని, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి సకాలంలో నివేదికలు తెప్పించుకోవాలని ఆదేశించారు.ది.

## నిండు కుండలా నాగార్జున సాగర్.. 22 గేట్లు ఎత్తివేత

**హైదరాబాద్ అక్టోబర్ 5,ప్రజావినికిడి,** నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో జలాశయం నిండు కుండలా మారింది. దీంతో ప్రాజెక్టు 22 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 2.27 లక్షల క్యూసెక్కులుగా ఉంది. సాగర్ కుడి కాల్వకు 10,040 క్యూసెక్కులను, ఎడమ కాల్వకు 8,896 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాగర్ పవర్ హౌస్‌కు 33,739 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 1.72 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 587.50 అడుగులుగా ఉంది. సాగర్ నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు, ప్రస్తుత నీటినిల్వ 305.80 టీఎంసీలుగా ఉంది.

## బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ ఓకే..

### ● హమాస్ అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ: ట్రంప్

**వాషింగ్టన్: అక్టోబర్ 5,ప్రజావినికిడి,** రెండేండ్లుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం ముగింపునకు మరో ముందడుగు పడింది. గాజా నుంచి బలగాలను ఉపసంహరించేందుకు ఇజ్రాయెల్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. హమాస్ కూడా దీన్ని అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని తెలిపారు. గాజాలో శాంతి స్థాపనకు ట్రంప్ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 20 అంశాలతో కూడిన ప్రణాళికను ఇరు పక్షాల ముందు ఉంచారు. దీనికి ఇజ్రాయెల్‌తోపాటు హమాస్ కూడా అంగీకరించిన విషయం తెలిసిందే.ప్రణాళికలో తొలిదశలో భాగంగా గాజా నుంచి బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ అంగీకరించిందని ట్రంప్ వెల్లడించారు. దీనిని హమాస్‌కు కూడా పంపించామని, అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని చెప్పారు. దీంతో ఇజ్రాయెల్– హమాస్ మధ్య బందీలు, ఖైదీల అప్పగింత ప్రారంభమవుతుందని తెలిపారు. బందీల అప్పగింత తర్వాత బలగాలు ఉపసంహరణకు నిబంధనలు రూపొందిస్తామని తన ట్రూత్ సోషల్‌లో ఆయన పోస్టు చేశారు.

## విజయ్ ప్రచార రథం సీజ్ చేసిన పోలీసులు..

(మొదటి పేజీ తరువాయి)

విచారణను వేగవంతం చేసింది. ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే, విజయ్‌కు మరో షాక్ తగిలింది.కరూర్ సభ జరగడానికి కొన్ని గంటల ముందు విజయ్ ప్రచార రథం ఇద్దరు యువకులను ఢీకొట్టింది.వారు తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, తాజాగా ఆ ప్రచార రథాన్ని స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌ను విచారిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## . మంత్రి వద్దకు 17 కీలక అంశాలు మాత్రమే

### ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

అమరావతి, **అక్టోబర్ 5,ప్రజావినికిడి,:** సత్వర నిర్ణయాలతో పాలనలో వేగాన్ని పెంచాలన్న ఉద్దేశంతో ఆరోగ్య శాఖలో ఫైళ్ల వికేంద్రీకరణకు మంత్రి సత్యకుమార్ శ్రీకారం చుట్టారు. దీనిపై ఆదివారం ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆరోగ్య శాఖలో మొత్తం 45 ప్రధాన విషయాల్లో 17 అంశాలకు సంబంధించిన ఫైళ్లు మాత్రమే మంత్రి వద్దకు వచ్చేలా.. మిగతావి ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారుల స్థాయిలోనే నిర్ణయం తీసుకోనేలా రూపొందించిన ప్రణాళికలకు మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. సీఎం ఆదేశాల మేరకు ఫైళ్ల వికేంద్రీకరణ తీసుకొచ్చామని మంత్రి సత్యకుమార్ వివరించారు. పలు విషయాల్లో ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి, మంత్రిత్వ శాఖలోని మధ్య స్థాయి అధికారులు, వివిధ విభాగాధిపతులు నిర్ణయాలు తీసుకుంటే సరిపోతుందని నిర్ణయించారు. ఉన్నతాధికారులతో పలు దఫాలు చర్చించి, నిర్ణయాధికార వికేంద్రీకరణపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించామన్నారు. విధానపర విషయాలు, క్యాబినెట్, చట్టసభలకు సంబంధించినవి, సీఎం ఆదేశాలు, సూచనలకు సంబంధించినవి, సిబ్బంది నియామకాలు, విజిలెన్స్‌కు సంబంధించిన, ఉన్నతస్థాయి అధికారులు, సిబ్బందికి చెందిన సర్వీసు విషయాలు, కొత్త కాలేజీలు, ఆస్పత్రుల ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు, తాత్కాలిక సిబ్బంది రెగ్యులరైజేషన్, రాష్ట్ర విభజన చట్టానికి సంబంధించిన అంశాలకు సంబంధించిన ఫైళ్లు మాత్రమే మంత్రి వద్దకు వస్తాయన్నారు. వివిధ స్థాయిల్లో నిర్ణయ సాధికారత కల్పించి అధికారులు, సిబ్బందిలో బాధ్యత, జవాబుదారీతనాన్ని పెంచడం, వేగంగా నిర్ణయాలు తీసుకోవడం, సిబ్బంది ఉత్పాదకతను పెంచడం ఈ వికేంద్రీకరణ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.

## బిసి రిజర్వేషన్ల పిటిషన్
## నేడు సుప్రీంలో విచారణ..

ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్లు తెలిసింది. బిసి రిజర్వేషన్లను సవాల్ చేస్తూ వంగా గోపాల్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. %కూశ్రీంశీ =ఘుం% – ఇడబ్ల్యూఎస్ పై ఇదేం నిర్లక్ష్యం? బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదో నెంబర్ జివో విడుదల చేయడంతోనే రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ల పరిమితిని దాటిపోయిందని హైకోర్టులో మాధవ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈ నెల ఎనిమిదో తేదీన హైకోర్టులో మలి విడత విచారణ జరగనున్నది. పార్టీపరంగా రిజర్వేషన్లు.. సుప్రీం కోర్టు, హైకోర్టులో బిసి రిజర్వేషన్లపై పట్టువదలకుండా న్యాయ పోరాటం చేయాలని ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమావేశంలో నిర్ణయించారు. అయితే కోర్టుల్లో అనుకూలంగా తీర్పు రాకపోతే పార్టీ పరంగా బిసిలకు రిజర్వేషన్లు కల్పించి బిసిలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు భావించారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా జాగ్రత్త..

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు సమక్షంలో బీజేపీ నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత పన్నులేసుడు తప్ప కొత్తవి ఇచ్చిందేమీ లేదని హరీశ్‌రావు అన్నారు. మళ్లీ భూముల ధరలు పడిపోయాయని తెలిపారు. బీర్ల ధరలు, విస్కీ ధరలు పెంచిండని తెలిపారు. ఆడోళ్లకి ఫ్రీ బస్సు అన్నాడు.. మొగోళ్లకు డబల్ టికెట్ కొడుతున్నారని తెలిపారు. కేసీఆర్ తెచ్చిన పథకాలను బందు పెట్టిండు.. న్యూట్రిషన్ కిట్టు బందు.. కేసీఆర్ కిట్టు బందు.. బతుకమ్మ చీరలు బంద్ అయినాయన్నారు. కేసీఆర్ ఉండంగా ఎట్ల ఇచ్చిండు.. రేవంత్ రెడ్డి ఎందుకు బంద్ చేసిండు అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిది కేవలం దోచుకునే ప్రభుత్వమని విమర్శించారు.మల్ల ఎటు చూసినా కేసీఆర్ రావాలనే గాలి మొదలైందని హరీశ్‌రావు తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ప్యాకేజి తెస్తా ప్యాకేజీ తెస్తా అన్నాడు.. రేవంత్ రెడ్డి వచ్చి ప్యాకేజ్ ఇస్తా అన్నాడు అని తెలిపారు. వరదలు వచ్చి రోజులు దాటినా ఒక్క రూపాయి అయినా రేవంత్ రెడ్డి ఇచ్చాడా అని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10,000 ఇస్తామన్నారని.. ఒక రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. తొందర్లో కాంగ్రెస్ బాకీ కార్డులు కూడా నియోజకవర్గానికి వస్తాయన్నారు. ప్రతి ఇంటికి బాకీ కార్డులను చేర్చాలని సూచించారు.ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద నెలకు 2500 ఇస్తానన్నాడని హరీశ్‌రావు తెలిపారు. 22 నెలలు నిండినై.. ఒక్కొక్క మహిళకు 55 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ బాకీ పడిందని అన్నారు. ఎవరైనా కాంగ్రెస్ వాడు ఊర్లకు వస్తే 55 వేల రూపాయలు ఇచ్చి మాట్లాడండి అని గల్ల పట్టి నిలదీయాలన్నారు. 200 పెన్షన్ 2000 చేసింది కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ ఇస్తున్న రెండు వేల పెన్షన్‌ను నాలుగు వేలు చేస్తానని రేవంత్ రెడ్డి అన్నాడని గుర్తుచేశారు. అవ్వకిస్తా, తాతకిస్తా, కోడలికిస్తా అన్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో వృద్ధులకు 44వేల రూపాయలు బాకీ పడిందని అన్నారు.రైతుబంధు 15వేలు ఇస్తా అన్నారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 15 వేలు ఇచ్చిందా అని ప్రశ్నించారు. పోయిన యాసంగికి 3 ఎకరాలకు ఇచ్చి మిగితా ఎగ్గొట్టిండని విమర్శించారు. కౌలు రైతుకి ఇస్తా, రైతుకి ఇస్తా అన్నాడని తెలిపారు. రైతుకు లేదు.. కౌలు రైతుకు లేదని అన్నారు. ఒక సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నాడని.. కానీ 5 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి అంటే చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్ అని ఎద్దేవా చేశారు. పథకాలు కటింగ్ పెడుతాడు. కేసీఆర్ కట్టిన బిల్డింగ్ లకు రిబ్బన్ కత్తిరిస్తారని అన్నారు. ప్రజలకు పాలేందో నీలేవో తెలిసిపోయిందన్నారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా 100 సీట్లు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రతి 3 బాటిళ్లలో ఒకటి కల్తీ మందే..

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు.మీ లిక్కర్ సిండికేట్లకు, గ్రామస్థాయి వరకూ విస్తరించిన బెల్టుషాపుల మాఫియాలకు, కల్తీ మద్యం వ్యాపారానికి అడ్డురాకూడదనే ఉద్దేశంతోనే ఒక వ్యూహం ప్రకారం మీరు ప్రభుత్వ మద్యం దుకాణాలపై విష ప్రచారం చేశారని వైఎస్ జగన్ అన్నారు. ఉద్దేశపూర్వకంగా వాటిని తీసివేసి, వాటి స్థానంలో మీ సిండికేట్లకు అప్పగించారని అన్నారు. మద్యం దుకాణాలు టీడీపీ వాళ్లవే అని తెలిపారు. బెల్టుషాపులు టీడీపీ వాళ్లవే అని పేర్కొన్నారు. ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లు టీడీపీ వాళ్లవే అని ఆరోపించారు. అక్రమ మద్యం తయారీ దారులు కూడా టీడీపీ నేతలే అని.. వాళ్లు తయారుచేస్తారు, ఆ తయారు చేసిన దాన్ని మీ వాళ్లే, మీ షాపులద్వారా, మీ బెల్టుషాపుల ద్వారా అమ్ముతారని తెలిపారు. అలా వచ్చిన డబ్బును వాటాలు వేసుకుని పంచుకుంటారన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యమేనన్న వార్తలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయని మండిపడ్డారు.లిక్కర్ వ్యవహారంలో మీ వ్యవస్థీకృత నేరాల ద్వారా ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడ్డమే కాదు, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మీరు దోచుకుంటున్నారని ఆరోపించారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దుచేసి విచ్చలవిడిగా మద్యం విక్రయాలను పెంచారని అన్నారు. మార్టులు పెట్టారు, తిరిగి మళ్లీ ఇల్లీగల్ బెల్టుషాపులు తెరిచారు, ప్రతి వీధిలోనూ పెట్టారు, రాత్రిపగలు తేడాలేకుండా లిక్కర్ అమ్మడం మొదలుపెట్టారు. ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లు తెరిచారని మండిపడ్డారు. ఇంత విచ్చలవిడిగా తాగిస్తున్నా సరే, CAG నివేదికల ప్రకారం 2024–25 ఆర్థిక సంవత్సరంలో మొదటి ఐదు నెలల్లో, అంటే ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారానే లిక్కర్ అమ్మకాలు ఉన్నప్పుడు రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయం ?6,782.21 కోట్లు కాగా, 2025–26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఐదు నెలల్లో, విచ్చలవిడిగా లిక్కర్ అమ్మినా సరే ఆదాయం ?6,992.77 కోట్లు మాత్రమే వచ్చిందని అన్నారు.. కేవలం 3.10% వృద్ధి మాత్రమే ఉందన్నారు. ఎక్కడైనా ప్రతిఏటా సహజంగా వచ్చే 10% పెరుగుదల కూడా రాలేదని.. అంటే దీని అర్థం, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని, సిండికేట్ల రూపంలో, కల్తీ లిక్కర్ తయారీ రూపంలో మీ ముఠా కొట్టేస్తున్నట్టేగా అర్థమని ప్రశ్నించారు.కల్తీ లిక్కర్ వ్యవహారాలు కొన్ని నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూస్తున్నాయని వైఎస్ జగన్ తెలిపారు. ఉత్తరాంధ్రలోనూ, గోదావరి జిల్లాల్లోనూ, ఇప్పుడు రాయలసీమలోనూ ఈ ఘటనలు బయటకు వచ్చాయన్నారు. కానీ విచారణ, దర్యాప్తు తూతూమంత్రంగానే సాగుతున్నాయన్నారు. దీనికి కారణం.. ఈ అక్రమాల వెనుక ఉన్నది మీ బినామీలు అయిన మీ టీడీపీవాళ్లే అని ఆరోపించారు. దీన్ని అరికట్టాలన్న చిత్తశుద్ధి ఉండి ఉంటే, ఇవాళ ములకలచెరువు ఘటన తర్వాత సప్లై చేసిన మద్యం షాపుల్లోనూ, బెల్టుషాపుల్లోనూ విస్తృతంగా తనిఖీలు జరిగి, కల్తీ బాటిళ్లను పట్టుకునేవారన్నారు. కానీ అలా జరగలేదని తెలిపారు.పైగా దీనికి కారకులైన వారిని రక్షించే ప్రయత్నం చేశారని వైఎస్ జగన్ మండిపడ్డారు. అన్నమయ్య జిల్లా స్థాయి ముఖ్యనేత, టీడీపీ ఇన్‌ఛార్జి కనుసన్నల్లో ఈ కల్తీమద్యాన్ని తయారు చేస్తే, వీరిని తప్పిస్తూ తూతూమంత్రంగా కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసులో నిందితుడు, టీడీపీ ఇన్‌ఛార్జి అనచరుడు మద్యం దుకాణం వైపు అధికారులెవ్వరూ కన్నెత్తిచూడలేదన్నారు. ఈ నేరాన్నంతటినీ విదేశాల్లో ఉన్న మరోవ్యక్తిపైకి తోసేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అసలు సూత్రధారులను కాపాడేలా స్కెచ్ వేసి, మీరు ఇచ్చిన ఆదేశాల మేరకు, మీ కార్యాలయ డైరెక్షన్‌లో రాత్రికి రాత్రే కేసు మార్చేశారన్నారు. దీనికి కారణం, ఈ దందాకు మీ నుంచి, మీ చెప్పుచేతల్లో ఉన్న వ్యవస్థలనుంచి పూర్తి సహాయ సహకారాలు ఉన్నాయి కాబట్టే అని అన్నారు. మీ సొంత ఆదాయాలకోసం ఇలా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం న్యాయమేనా అని నిలదీశారు.

# తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసీ: కేటీఆర్



**హైదరాబాద్ : అక్టోబర్ 5,ప్రజావినికిడి,** సిటీ బస్సు చార్జీల పెంపుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జంటనగరాల్లో బస్ చార్జీల పెంపు నిర్ణయం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకేసారి ఏకంగా రూ.10 పెంచి పేద, మధ్య తరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని సీఎం నిర్ణయించారని ధ్వజమెత్తారు. చార్జీల పెంపుతో ప్రయాణికుడిపై నెలకు రూ.500 అదనపు భారం పడుతుందని చెంపారు. బడుగు జీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కనీస చార్జీపై 50 శాతం ధర పెంచడం అసమర్థ విధానాలకు నిదర్శనమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకున్నారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.'సిటీ బస్సు చార్జీలను ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఒకేసారి 10 రూపాయలు పెంచి జంట నగరంలోని పేద మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్న రేవంత్ రెడ్డి నిర్ణయాలు దుర్మార్గమైనవి. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో అల్లాడుతున్న తరుణంలో.. ప్రతి ప్రయాణికుడిపై నెలకు 500 రూపాయల అదనపు భారం మోపితే బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలి. ఇప్పటికే విద్యార్థుల బస్ చార్జీలు, టీ–24 టిక్కెట్ చార్జీలను పెంచింది చాలదన్నట్టు.. ఇప్పుడు కనీస చార్జీపై కనికరం లేకుండా 50 శాతం టిక్కెట్టు ధరలను పెంచడం రేవంత్ అసమర్థ విధానాలకు నిదర్శనం. రాజధానివాసుల నడ్డివిరిచి ప్రతినిత్యం దాదాపు కోటి రూపాయల భారం మోపాలని చూస్తున్న ముఖ్యమంత్రి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకుంటున్నట్టు అర్థమవుతోంది. తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసిని గట్టెక్కించాల్సిందిపోయి, సామాన్య ప్రయాణికుల నడ్డి విరచాలని చూడటం క్షమించరానిది.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# పాక్ ను మహిళలూ మట్టికరిపించారు



అది పురుషుల క్రికెట్ అయినా, మహిళల క్రికెట్ అయినా... వరల్డ్ కప్ చరిత్రలో పాకిస్తాన్ చేతిలో ఇప్పటివరకు భారత్ ఓడింది లేదు. ఇప్పుడు కూడా అదే ఆనవాయతీ కొనసాగింది. ఐసీసీ మహిళల ప్రపంచకప్ 2025లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియం వేదికగా జరిగిన ఈ పోరులో టీమిండియా 88 పరుగుల భారీ తేడాతో పాక్‌ను చిత్తు చేసింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. 248 పరుగుల లక్ష్యఛేదనలో పాక్ చేతులెత్తేసింది.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ ఫాతిమా సనా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు స్మృతి మంధాన (23), ప్రతిక రావల్ (31) శుభారంభం అందించారు. ఆ తర్వాత హర్లీన్ డియోల్ (46) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. జెమీమా రోడ్రిగ్స్ (32), దీప్తి శర్మ (25) కూడా రాణించారు. అయితే, చివర్లో వికెట్ కీపర్ రిచా ఘోష్ కేవలం 20 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 35 పరుగులు చేసి అజేయంగా నిలవడంతో భారత స్కోరు 247 పరుగులకు చేరింది. పాక్ బౌలర్లలో డయానా బేగ్ 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం 248 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్‌ను భారత బౌలర్లు కట్టుదిట్టంగా కట్టడి చేశారు. పాక్ బ్యాటర్లలో సిద్రా అమీన్ (81) ఒంటరి పోరాటం చేసినా, ఇతర బ్యాటర్ల నుంచి ఆమెకు ఏమాత్రం సహకారం అందలేదు. నటాలియా పర్వైజ్ (33) మినహా మిగతా వారంతా విఫలమయ్యారు. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్, దీప్తి శర్మ చెరో 3 వికెట్లు తీసి పాక్ పతనాన్ని శాసించారు. స్నేహ్ రాణాకు 2 వికెట్లు దక్కాయి. దీంతో పాకిస్థాన్ జట్టు 43 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ విజయంతో ప్రపంచకప్‌లో భారత్ తన ప్రస్థానాన్ని ఘనంగా కొనసాగిస్తోంది.

# రామేశ్వర్ బండలో అమ్మవారి నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్..



**ప్రజావినికిడి,(పటాన్చెరు):**
పటాన్చెరు మండలం రామేశ్వరం బండ గ్రామంలో విజయదశమి పురస్కరించుకొని అక్కడి తాజా మాజీ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి కళాకారులు ఫోర్స్ సింగర్ జంగి రెడ్డి చేత ఆటపాటలతో అంగరంగ వైభవంగా విజయదశమిని పురస్కరించుకోవడం జరిగింది.అమ్మవారి విగ్రహాల నిమజ్జన శోభాయాత్రలలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారి దయ ప్రతి ఒక్కరి పైన ఉండాలని సకాలంగా వర్షాలు పంటలు అమ్మవారి దయతో కలుగుతున్నాయని ప్రతి ఒక్కరికి అమ్మవారి అండదండలు అనుగ్రహాలు ఉండాలని ఎమ్మెల్యే కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ను తాజా మాజీ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు పండుగలు సమాజంలో సంబంధ బాంధవ్యాలు పెంపొందించడంతోపాటు ఐక్యతను మేలుకొలుపుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు

# దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న నందారం నరసింహ గౌడ్..





**ప్రజావినికిడి,(అమీన్పూర్):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాలను దర్శించుకుని..అన్న ప్రసాద కార్యక్రమాలను ప్రారంభించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ నందారం నరసింహా గౌడ్ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో. ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందారం శ్రీనివాస్ గౌడ్,కాళివాసులు పాల్గొన్నారు

# కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ గా బి.ఉజ్వల ఎన్నిక

### అభినంధించి సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పిల్లల ఎదుగుదలే తల్లిదండ్రులకు సమాజంలో గొప్ప గౌరవమని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని తిరుమల కాలనిలో ఉన్న ఆర్ఎంపీ లక్ష్మదేవి పద్మనాభం దంపతుల కుమార్తె బి.ఉజ్వల ఇటీవలి కాలంలో విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో కామర్షియల్ టాక్స్ ఆఫీసర్ ఎన్నికైన సందర్భంగా బి.ఉజ్వలను ఆమె తల్లిదండ్రులను వారి నివాసంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,కష్టపడి చదివి సమాజంలో వారి తల్లిదండ్రులకు గుర్తింపు తెచ్చిన ఉజ్వలను అభినందిస్తూ రానున్న రోజుల్లో ఉద్యోగ రంగంలో మరింత ఎత్తుకు ఎదగాలని వారికి అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్ జూపల్లి కౌసల్య శంకర్,పిల్లి శారదాశేఖర్ నాయకులు దినేష్ సాగర్ రాఘవేందర్,హరి క్రిష్ణ,రమేష్ గౌడ్, నర్సిమా గౌడ్ తదితరులు సన్మానించారు

# నేటి నుండి ప్రజావాణి కొద్ది రోజులు రద్దు..

### జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి..

### ఎన్నికల తర్వాత ప్రజావాణిలో పిర్యాదులు స్వీకరించడం జరుగుతుంది..

**ప్రజావినికిడి, (రంగారెడ్డి):అక్టోబర్5**
జిల్లాలో స్థానిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎంపిటిసి,జెడ్పీటీసీ,సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు.జిల్లా ప్రజలు,పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.



# నాలలో పేరుకుపోయిన సిల్టును వెంటనే తొలగించండి..

## ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
లింగోజిగూడా డివిజన్ పరిధిలోని గ్రీన్ పార్క్ కాలనీ నందుగత 15 రోజుల నుంచి ఎస్.ఎన్.డి.పి.నాలా మురుగునీరు క్యాచ్ పిట్స్ ద్వారా పొంగి పోర్లి కాలనీవాసుల ఇండ్ల నుండి బయటికి కదలలేని పరిస్థితుల్లో అట్టి విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో ఆదివారం రోజు అట్టి ప్రదేశం నందు పర్యటించి సమస్య పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేయడమైనది.ఎస్.ఎన్.డి.పి.నాలలో పేరుకుపోయిన సిల్టును వెంటనే తొలగించుటకు ప్రత్యేక చర్యలకై ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగింది.అవసరమైతే ఎస్.ఏన్.డి.పి.నాలా స్లాబ్ బ్రేక్ చేసి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరడమైనది.సరూర్ నగర్ చెరువు ముఖద్వారం వద్ద పేరుకుపోయిన సిల్ట్ ను తొలగించవలసిందిగా ఆదేశించడం జరిగింది.అలాగే ఎస్.ఎన్.డి.పి.నాల శివగంగా థియేటర్ వద్ద గల ఔట్లెట్ సమస్యను జోనల్ కమిషనర్ తో మాట్లాడి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం అయినది. క్షేత్ర పర్యటనలో జి.హెచ్. ఎం.సి.ఇంజనీరింగ్ అధికారులు,లింగోజిగూడా డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,మాజీ అధ్యక్షులు తిలక్ రావు,జగన్నాథ్ రెడ్డి,మధుసాగర్ ,ప్రకాష్,ఇంద్రజీ, అనిల్,ప్రసాద్,శ్రీకాంత్,అరుణ్,యశ్వంత్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జగన్ రెడ్డి,కార్యదర్శి మహిపాల్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు రాఘవేందర్ రెడ్డి,సురేష్,శేఖర్,నారాయణ రెడ్డి,వెంకట్ రెడ్డి,రామయ్య,సువర్ణ,యాదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బస్సు చార్జీల పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలి..

## బస్సు చార్జీల పెంపు భారాన్ని పేదలపై రుద్దడం సరికాదు..

### తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూప్ సింగ్ నాయక్..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సిటీ బస్సు చార్జీల పెంపు నిర్ణయాన్ని విమరించుకోవాలని తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూప్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు.బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు.మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. బస్సుల సంఖ్యను గణనీయంగా తగ్గించి.. బస్సు ప్రయాణాన్ని ఇబ్బందికరంగా మార్చేసింది..బస్సుల సంఖ్యను పెంచడాన్ని పక్కన పెట్టి చార్జీల భారాన్ని భారీగా పెంచేసింది.
పండుగల పేరుతో ప్రజలపై అదనపు చార్జీల భారాన్ని మోపిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పండుగ ముగియగానే సిటీలో చార్జీలను భారీగా పెంచింది. ఒక్క స్టేజీ



దాటితే రూ.10 అదనపు చార్జీ అంటే సామాన్యులు,నిత్యం పని చేసుకుంటేనే బతికేవారి పరిస్థితి ఏం కావాలి?ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేదే సామాన్యులు,పేద, మధ్య తరగతి ప్రజలు.. వారిపై ఇంతలా చార్జీల భారం మోపడం సరికాదు.. ప్రజలకు ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత అన్ని చార్జీలు పెంచి పేదల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి తప్పుడు విధానాలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అవుతోందని.. ఇప్పుడు చార్జీల పెంపుతో సామాన్యులు మరిన్ని ఇబ్బందుల పాలవుతారని ఆందోళన వ్యక్తం చేశారు.
చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ జాగృతి పక్షాన ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రావు,యువ జాగృతి అధ్యక్షుడు శివారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పాండురంగారెడ్డి, నాయకులు సత్యనారాయణ, జితేందర్,రవి రాథోడ్, పాలె నిష,కిషన్ నాయక్,కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తన చిన్ననాటి స్నేహితురాలు వెంకటలక్ష్మీని పరామర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత..

**వెంకటలక్ష్మీ భర్త మల్లారెడ్డి మరణించడంతో ఆమెతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన కవిత..**

**ప్రజావినికిడి, (సిద్దిపేట):**
20 రోజుల వ్యవధిలోనే రెండోసారి చింతమడకకు రావాల్సిన సందర్భం వచ్చిందినా చిన్ననాటి స్నేహితురాలు వెంకటలక్ష్మీ భర్త మరణించడంతో ఈ కష్టసమయంలో ఆమెను ఓదార్చి ధైర్యం ఇవ్వాలని స్నేహితురాలిగా ఇక్కడికి వచ్చాను.20 రోజుల క్రితం నేను బతుకమ్మ ఆడాటానికి వచ్చినప్పుడు గ్రామస్తులంతా కలిసి పెద్ద ఎత్తున బతుకమ్మలతో వచ్చి నాకు స్వాగతం పలికారు.ఆ రోజు నా స్నేహితులు వెంకటలక్ష్మీ, బాలమణి తో కలిసి చిన్నప్పుడు బతుకమ్మ ఆడుకున్న రోజులను గుర్తు చేసుకున్నాం..20 రోజుల క్రితం నాతో కలిసి ఆడిపాడిన వెంకటలక్ష్మీకి ఈరోజు పెద్ద కష్టం వచ్చింది.. అనుకోకుండా ఆమె భర్త చనిపోయారు.ఈ క్లిష్టసమయంలో వెంకటలక్ష్మీ కుటుంబ సభ్యులకు




భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానుఆడబిడ్డకు భర్తను కోల్పోవడానికి మించిన కష్టం ఇంకొకటి ఉండదు..ఆమె ఈ కష్టం నుంచి బయట పడాలని,వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భగవంతుడిని వేడుకుంటున్న అని అన్నారు



# వేగంగా 2వ దశ మెట్రో విస్తరణ..8 కారిడార్లకు వేర్వేరుగా టెండర్లు..

**హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 5,ప్రజావినికిడి,** హైదరాబాద్ నగరంలో మెట్రోరైలు రెండో దశ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని క్షేత్రస్థాయిలో ఉండే అడ్డంకులను వడివడిగా తొలగించుకుని ముందుకు సాగేందుకు ప్రయత్నిస్తోంది. ఎల్అండ్‌టీ నుంచి మొదటి దశలోని మూడు కారిడార్ల నిర్వహణ బాధ్యతలను పూర్తిగా తీసుకునేందుకు ఆ సంస్థతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో రెండో దశ పనులపై ఫోకస్ పెట్టింది. ఈ మేరకు మొత్తం 8 కారిడార్లకు సంబంధించిన నిర్మాణాన్ని ఒకేసారి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎనిమిది కారిడార్లకు సంబంధించి మొత్తం 162.9 కిలోమీటర్ల పనులకుగాను రూ.43,847.22 కోట్లు కేటాయించింది. ప్రాజెక్టులో 48 శాతం వాటా కింద అంతర్జాతీయ బ్యాంకుల నుంచి 2-4 శాతం వడ్డీతో రుణాలు సేకరించనుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం సావరీన్ గ్యారంటీ ఇవ్వడంతోపాటు తన వంతు వాటాగా 18 శాతం నిధులు సమకూర్చనుంది.



ఇక ఎల్అండ్‌టీ నుంచి మొదటిదశ కారిడార్లను టేకోవర్ చేసుకున్న నేపథ్యంలో రెండో దశలో ప్రతిపాదించిన అన్ని కారిడార్లకు సంబంధించిన డీపీఆర్‌లకు కేంద్రం నుంచి అనుమతి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీలోని వివిధ శాఖల మంత్రులను పలు దఫాలుగా కలిసి రెండో దశ విస్తరణ ప్రాధాన్యాన్ని వివరించారు.
ఎల్అండ్‌టీతో తమకు ఎలాంటి ఇబ్బందులు లేవని, నెట్ వర్కింగ్, టికెట్ ధరలన్నీ ఒకే గొడుగు కింద ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. ఈ మేరకు ఎల్అండ్‌టీతో కుదుర్చుకున్న ఒప్పంద పత్రాలను కేంద్రానికి త్వరగా అందజేసేందుకు చర్యలు తీసుకుంటోంది. కేంద్రం నుంచి డీపీఆర్‌లకు గ్రీన్‌సిగ్నల్ లభించిన వెంటనే 8 కారిడార్లకు వేర్వేరుగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఒకే టెండర్ కింద అన్నింటినీ నిర్వహిస్తే పనులన్నీ ఆలస్యమవుతాయని భావిస్తోంది. దీంతో ఒక్కో సంస్థకు ఒక్కో కారిడార్‌ను అప్పగించి పూర్తి చేయించాలని చూస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తక్కువ దూరం కలిగిన ఎల్బీనగర్-హయత్‌నగర్ (7.1 కిలోమీటర్లు), ఎంజీబీఎస-చాంద్రాయణగుట్ట (7.5 కిలోమీటర్లు), రాయదుర్గం-కోకాపేట్ నియోపోలీస్ (11.6 కిలోమీటర్లు) పనులను పూర్తి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు రెండో దశలోని పార్ట్-ఏలో ప్రతిపాదించిన ఓల్డ్‌సిటీ కారిడార్‌కు ఆస్తుల సేకరణ ఇప్పటివరకు 65 శాతం పూర్తయింది. ఈ నెలాఖరులోగా మిగతా ఆస్తులను సేకరించి టెండర్ పిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సంగెంకలాన్ ఘటన కక్షపూరితం

**బీజేపీ నాయకులపై అక్రమ కేసులు -గ్రామంలో భారతీయ జనతా పార్టీ సత్తా చూపిస్తాం**

**బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు**



**తాండూరు అక్టోబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు మండలం సంఘంకలన్ గ్రామంలో చోటు చేసుకున్న ఘటన కక్షపూరితంగా చేశారని, బీజేపీ నేతల పై అక్రమ కేసులు పెట్టారని తాండూరు మండల బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆంజనేయులు మీడియాతో మాట్లాడుతూ.. తాండూరు మండగం సంగెం కలాన్ గ్రామంలో జరిగిన ఇరువర్గాల ఘర్షణ ఘటన పై కరణ్ కోట్ పోలీసులు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గ్రామంలో సంజీవరెడ్డిని తట్టుకోలేక కక్షపూర్వకంగా కేసులు పెట్టారని అన్నారు. ఏలాంటి విచారణ లేకుండా కేసులు పెట్టడం తగదని అన్నారు. త్వరలోనే జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ గ్రామంలో బీజేపీ సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో దుర్మార్గాలకు పాల్పడే పార్టీలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ వడ్ల విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఓంకార్ సేవా సమితి ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**తుల్జాపూర్ ప్రయాణికులకు సమితి సభ్యుల ఉదారత**






**యాలాల అక్టోబర్ 5,ప్రజావినికిడి,** పవిత్ర పుణ్యక్షేత్రమైన తుల్జాపూర్ వెళ్లే భక్తులకు, ప్రయాణికులకు ఓంకార్ సేవా సమితి ఆధ్వర్యంలో అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా తుల్జాపూర్ వెళ్లే వేలాది మంది భక్తులకు అల్పాహారం పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓంకార్ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల నుండి తుల్జాపూర్ కు వెళ్లే భక్తులకు అల్పాహారం అందిస్తున్నట్లుగా తెలిపారుభక్తులకు సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని" తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో సమితి అధ్యక్షులు రమేష్ కలికర్, కార్యదర్శి పతంగి ప్రసాద్, డైరెక్టర్ మున్నా, కోశాధికారి జనార్ధన్ మరియు నరేష్ సలహాదారులు అంబాదాసు వివేక్ తదితరులు ఉన్నారు

## ఈత కు వెళ్లి వరద ప్రవాహానికి నీట మునిగి యువకుడు మృతి





**యాలాల అక్టోబర్ 5,ప్రజావినికిడి,** చెరువులో ఈతకు వెళ్లిన యువకుడు వరదనీటి ప్రవాహానికి నీటిలో మునిగి మృతి చెందాడు. ఈ సంఘటన యాలాల మండలం ముకుందాపూర్ తండాలో చోటుచేసుకుంది. కుటుంబీకులు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం. యాలాల మండలం ముకుందాపూర్ తండా కు చెందిన సునీల్ కుమార్ తండ్రి రతన్ సింగ్ (18) ఆదివారం సరదాగా తన స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలోని ముద్దాయి చెరువులో ఈతకు వెళ్లారు. ఈతకు వెళ్లిన సునీల్ కుమార్ చెరువుగట్టు నుంచి మరో గట్టుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో వరద నీరు ఎక్కువ కావడంతో నీటి ప్రవాహంతో మునిగి కొట్టుకుపోయినట్లుగా తోటి స్నేహితులు తెలిపారు మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటన గ్రామంలో విషాదఛాయలు ఉన్నాయి. సాయంత్రం వేళలో సునీల్ మృతదేహం బయటికి కనిపించగా పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి పోలీసులు తరలించారు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపారు

## కాకా వెంకటస్వామి సేవలు మరువలేనివి


**మండల కాంగ్రెస్ నేతలు -కాకా జయంతి సందర్భంగా ఘన నివాళులు**




**మందమర్రి,అక్టోబర్ 5,ప్రజావినికిడి,** దివంగత కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) బడుగు, బలహీన కార్మిక వర్గానికి చేసిన సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాకా 96వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఉన్న గడ్డం వెంకటస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్రమంత్రిగా నిస్వార్థ సేవలు అందించి, నిరుపేద అణగారిన వర్గాల సంక్షేమానికి కాకా వెంకటస్వామి చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు. బొగ్గు గని కార్మికులకు పెన్షన్ పథకాన్ని తీసుకువచ్చి, గని కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపారని, సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి, కార్మికపక్షపాతిగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు నీలయ్య, మాజీ మండల అధ్యక్షుడు కడారి జీవన్ కుమార్, మాజీ సర్పంచ్ గోదరి రాజేష్, మాజీ ఎంపీటీసీ దుర్గం కుమారస్వామి, సీనియర్ నాయకులు కొట్టే సంపత్ కుమార్, పెంచాల రాజలింగు, మాసు సంతోష్ కుమార్, ఆకుల అంజి, దుర్గం కుమార్, దుర్గం సుధాకర్, ఎన్ పున్నం లు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**బషీరాబాద్ ఎస్సై నూమాన్ అలీ**





**బషీరాబాద్ ,అక్టోబర్ 5,ప్రజావినికిడి,**బషీరాబాద్ మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బషీరాబాద్ ఎస్సై నూమాన్ అలీ తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు పాత ఇళ్లల్లో ఉండకూడదని వర్షాల కారణంగా అలాంటి ఇల్లు కూలి నష్టాన్ని కలిగిస్తాయని అన్నారు మండల కేంద్రంలో డాక్టర్ జయరాం చారి ఆసుపత్రి పక్కన ఉన్న పాత ఇల్లు కూలి ఓ వ్యక్తిపై గోడ పడడంతో స్థానికంగా నివాసం ఉంటున్నటువంటి అబ్దుల్ ఖాదిర్ తులసి అనే వ్యక్తులు చూసి కాపాడడం జరిగిందని తెలిపారు.కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధి..!

**ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దాలి: సీఎం**

- 16న ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ఉన్నతాధికారులకు సూచనలు
- వర్చువల్‌గా పాల్గొన్న డిప్యూటీ సీఎం
- శబరిమల, ఇతర ఆలయాలను పరిశీలించి అభివృద్ధి చేద్దామని పవన్ సూచన





**అమరావతి అక్టోబర్ 5,ప్రజావినికిడి,** తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆదివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం అభివృద్ధిపై సమీక్షించారు. దేవదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఏటా లక్షల సంఖ్యలో శ్రీశైలం ఆలయానికి భక్తులు వస్తున్నందున మెరుగైన సదుపాయాలు ఎలా కల్పించాలి, మాస్టర్‌ప్లాన్, అటవీ శాఖ అంశాలపై సమావేశంలో చర్చించారు. ఆలయ అభివృద్ధికి 2 వేల హెక్టార్ల అటవీభూమి కేటాయించాల్సిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ శ్రీశైలానికి వస్తున్న నేపథ్యంలోఏర్పాట్లపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా, పర్యావరణహితంగా అన్ని రకాలుగా ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. అందుకోసం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రధానంగా శ్రీశైలానికి జాతీయ రహదారులను అనుసంధానం చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. భక్తులు పెరుగుతున్నందున ఆలయ సమగ్రాభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల నుంచీ లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున సౌకర్యాలు విస్తరించాలన్నారు. శబరిమల, ఇతర ప్రముఖ దేవాలయాల్లో సౌకర్యాలు పరిశీలించి అభివృద్ధి చేద్దామని సూచించారు. శ్రీశైలాన్ని ఆదర్శప్రాయ యాత్రాస్థలంగా తీర్చిదిద్దేందుకు దేవదాయ, అటవీ, పర్యాటక శాఖల నడుమ సమన్వయం అవసరమన్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపైనా అధికారులకు తగు సూచనలు చేశారు. ఆలయంలో మల్లికార్జునస్వామి దర్శనానికి భక్తులు వెళ్లేందుకు, బయటకు రావడానికి ఇప్పుడు ఒకే మార్గం ఉంది. బయటకు వచ్చేందుకు వేరే మార్గం ఏర్పాటుపైనా సమీక్షలో చర్చించారు.

## బతుకమ్మను ఎత్తి నిమజ్జన చేసుకున్న రాయికల్ మండల మహిళలు

**చెర్ల కొండాపూర్లో బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తున్న మహిళలు**

**రాయికల్ ,అక్టోబర్ 5,ప్రజావినికిడి,** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని అన్ని గ్రామాలలో బతుకమ్మ ఎత్తుకొని నృత్యలతో నిమజ్జనాతో పూర్తి చేసుకున్నారు చేర్ల కొండాపూర్ గ్రామంలో బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకున్నారు

గ్రామంలోని మహిళలు బతుకమ్మ లు ఎతుకుని బస్టాండ్ లోకి బయలుదేరి అందరూ అక్కడి గుమిగుడి అక్కడినుండి బతుకమ్మ నృత్యాలతో డీజే సౌండ్ల పాటలు పాడుతూ అట్టి పాటలు చూడటానికి పెద్ద ఎత్తున పురుషులు చూస్తూ వారి ఫోటోలు వీడియో లు దిసుకుంటూ బతుకమ్మ కోలాహ లాముతో బస్టాండ్ నుండి హనుమాన్లు మీదుగా పల్లె ద్వారా చెరువు దాకా ఈ యాత్రకు కొనసాగింది చివరగా బతుకమ్మను నిమజ్జనలు చేసి మళ్లీ సంవత్సరం లో కలుస్తామని విడుకొలు పలుకుతూ మహిళలు వెలుతురులా మధ్య వేను తిరిగారు



గ్రామ పెద్దలు సంఘాల ద్వారా బతుకమ్మకు డీజే సౌండ్లకు లైయిట్లకు సహాయం చేసిన పేద్దలకు మహిళలలు కృతజ్ఞతలు తెలిపారు ఇదిలా ఉండగా రాయికల్ మండలంలోని పలు గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాలు మండల వ్యాప్తంగా ఇటిక్యాల్ మైత పూర్ రామాజీపేట భూపతిపూర్ ముట పెల్లి కొత్తపేట ఆలూరు వీరాపూర్ అల్లిపూర్ కిష్టంపేట్ సింగరావుపెట్



గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాలు అతి బ్రహ్మాండంగా జరిగింది డిజె సౌండ్లతో మహిళల నృత్యలు చేస్తూ ప్రదర్శనలు జరిగాయి ప్రజలు ఎంతో ఆనందదాయకంగా ఈ ఉత్సవాలను తిలకించారు అలాగే కోరుట్ల మండల వెంకట పూర్ లోబతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు కొంతమంది మిత్రులు కలయికతో వాళ్ళ ఆనందానికి అంతులు లేకుండా పోయింది

# డార్జిలింగ్‌లో వరుణుడి బీభత్సం

**భారీ వర్షాలకు వరదలు, విరిగిపడ్డ కొండచరియలు -వేర్వేరు ప్రాంతాల్లో 20 మంది దుర్మరణం**

డార్జిలింగ్, అక్టోబరు 5 : పశ్చిమ బెంగాల్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం డార్జిలింగ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. శనివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల వల్ల డార్జిలింగ్, ఆ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో వరద పోటెత్తగా, చాలా చోట్ల పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో డార్జిలింగ్, ఆ జిల్లాలోని మిరిక్ సహా ఇతర ప్రాంతాల్లో ఆదివారం జరిగిన ఘటనల్లో పలువురు చిన్నారులు సహా 20 మంది ప్రాణాలు కోల్పోయారు.ఒక్క మిరిక్ ప్రాంతంలోనే 11 మంది ప్రాణాలు కోల్పోగా ఏడుగురు గాయపడ్డారని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రకటించాయి. మిరిక్, సిలిగురి ప్రాంతాలను కలిపే బాలాసోన్ నదిపై దుదియాలో ఉన్న ఓ వంతెన కూలిపోయింది. దీంతో పరిసర ప్రాంతాలకు



రాకపోకలు పూర్తిగా తెగిపోయాయి. కొండచరియలు విరిగి పడడంతో పెద్ద సంఖ్యలో ఇళ్లు ధ్వంసమై చాలా మంది నిరాశ్రయులవ్వగా.. పలువురి ఆచూకీ గల్లంతయింది. వర్షాలకు తోడు కొండచరియలు విరిగి పడుతుండడంతో డార్జిలింగ్‌లోని పర్యాటక ప్రదేశాలను తాత్కాలికంగా మూసేశారు. డార్జిలింగ్ అందాలను చూసేందుకు వచ్చిన వేల మంది పర్యాటకులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. సోమవారం వరకు డార్జిలింగ్‌లో భారీ వర్షాలు కొనసాగుతాయనే వాతావరణ శాఖ హెచ్చరించింది. మరోపక్క, భూటాన్‌లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశముందనే హెచ్చరికలు కూడా ఉన్నాయి. కాగా, డార్జిలింగ్‌లో విపత్కర పరిస్థితిపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరోవైపు, నేపాల్‌లోనూ భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో నేపాల్‌లో 51 మంది ప్రాణాలు కోల్పోయారు.


# మొయినాబాద్‌లో డ్రగ్స్ పార్టీ భగ్నం..

## వెలుగులోకి సంచలన విషయాలు

%రంగారెడ్డి జిల్లా,,**అక్టోబర్ 5,ప్రజావినికిడి,**

మొయినాబాద్‌లో డ్రగ్స్ పార్టీని భగ్నం చేశారు రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు. ఇంటర్మీడియట్ చదువుతున్న 50 మందికి పైగా పార్టీలో పాల్గొన్నట్లు సమాచారం. ఈ పార్టీలో డ్రగ్స్ మద్యం, స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. చెర్రీ వోక్స్ ఫార్మ్ హౌస్ యజమానిపై కేసు నమోదు చేశారు పోలీసులు.

డ్రగ్స్ పార్టీలో 14 మందికి పైగా యువతులు, 35




మందికి పైగా యువకులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. డ్రగ్స్ టెస్ట్ నిర్వహించగా ఇద్దరికీ పాజిటివ్ వచ్చింది. ఫామ్‌హౌస్‌లో ఎలాంటి పర్మిషన్స్ లేకుండా ఉన్న 8 బాటిళ్ల మద్యాన్ని, డీజేని సీజ్ చేశారు పోలీసులు. పార్టీ నిర్వాహకుడు కిషన్‌తో పాటు మరో ఐదు మందిపై కేసు నమోదు చేశారు పోలీసులు. ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రాప్ హౌస్ పేరుతో ఐడీ క్రియేట్ చేసి ఆన్‌లైన్ ద్వారా ఒక్కో విద్యార్థి నుంచి రూ.1300లు తీసుకున్నాడు నిర్వాహకుడు కిషన్

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం





**మందమర్రి, ,అక్టోబర్ 5,ప్రజావినికిడి,**పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చనిపోయిన సభ్యుల పిల్లల చదువుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. పట్టణంలోని ఫోటో భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కుటుంబ భరోసా మిగులు నిధుల నుండి ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున మొత్తం నలుగురి పిల్లలకు 20 వేల రూపాయల చెక్ ను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి మాట్లాడుతూ, ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమానికి అసోసియేషన్ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరజ్, మాజీ ఉపాధ్యక్షుడు కామెర గణేష్, కార్యదర్శి. బదావత్ కృష్ణ, ప్రచార కార్యదర్శి రామస్వామి సురేందర్ లు పాల్గొన్నారు.

# మైల్వార్‌లో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**బషీరాబాద్ ,అక్టోబర్ 5,ప్రజావినికిడి,**



బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల ను ఎస్సై నూమాన్ అలీ పట్టుకోవడం జరిగింది. ఎస్సై నూమాన్ అలీ తెలిపిన వివరాల ప్రకారం మైల్వార్ గ్రామానికి చెందిన మున్నూరు శామప్ప తండ్రి లక్ష్మప్ప కు చెందిన ట్రాక్టర్ లో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నరాని టాక్టర్ల ను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించామని ఆ వ్యక్తి పైన కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు

## బషీరాబాద్ మండలంలో మిషన్ భగీరథ నీరు రెండు రోజులు బంద్



**బషీరాబాద్ ,అక్టోబర్ 5,ప్రజావినికిడి,**బషీరాబాద్ మండలంలోని అన్ని గ్రామాలకు రెండు రోజులు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మిషన్ భగీరథ సబ్ డివిజన్ తాండూర్ వారు తెలిపారు. ఎందుకనగా బండవాగు వరదల కారణంగా వస్తున్న పైప్ లైన్ డామేజ్ అవ్వడం జరిగిందని అందువల్ల రెండు రోజులు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ముదివేడు పోలీస్ స్టేషన్ ను ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ..

**మదనపల్లి ,అక్టోబర్ 5,ప్రజావినికిడి,**




అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు ఆదివారం మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ముదివేడు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు పలు సూచనలు జారీ చేశారు.పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, సీడి ఫైళ్లు, %జజుచీూ% ఎంట్రీలు సమయానుకూలంగా అప్‌డేట్ చేయాలని ఆదేశాలు.స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచినందుకు సిబ్బందిని అభినందించారు. పరిశీలించారు.రాబోయే పంచాయతీ ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో విజిబుల్ పోలీసింగ్ పెంచాలని ఆదేశం.ట్రబుల్ మాంగర్లు గుర్తించి మండల రెవెన్యూ కార్యాలయంలో బైండోవర్ చేయాలని సుచించారు తడయల్ 112 ఫోన్ కాల్స్ ఆలస్యం లేకుండా వెంటనే అటెండ్ చేయాలని ఆదేశించారు.రాత్రివేళల్లో గస్తీ పెంచి విజిబుల్ పోలీసింగ్ ఖచ్చితంగా ఉండాలని స్పష్టం.మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదని,బెల్ట్ షాపులు ఎక్కడా లేకూడదని స్పష్టమైన ఆదేశం. ముదివేడు పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా నమోదవుతున్నందున డ్రంక్ అండ్ డ్రైవ్,మైనర్ డ్రైవింగ్,హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, ఓపెన్ డ్రింకింగ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం. మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు త్వరగా దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ వేయాలని ఆదేశించారు.అంగళ్లు చుట్టుపక్కల సీసీ కెమెరాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశం.ముదివేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని హాస్టల్స్‌లో ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకుంటాం

### అన్ని స్థానాలలో పోటీ చేస్తాం
### సంఘం కాలన్ ఘటన కక్ష సాధింపు
### స్థానిక సంస్థల ఎన్నికల
### జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి బాలేశ్వర గుప్తా



**వికారాబాద్ ,అక్టోబర్ 5,ప్రజావినికిడి,**
స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చి జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా స్థానిక సంస్థల కన్వీనర్ తాళ్లపల్లి బాలేశ్వర గుప్తా పేర్కొన్నారు. ఆదివారం తాండూరు పట్టణం లో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల పై అనుసరించవలసిన దిశా నిర్దేశం అభ్యర్థుల కార్యచరణ లో భాగంగా జిల్లా బిజెపి నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం కి బిజెపి పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ బాలేశ్వర గుప్తా హాజరయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలి శివకుమార్, సీనియర్ నాయకులు మనోహర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సాయి రెడ్డి, స్టేట్ జీఎస్టి సభ్యులు ఆంజనేయులు తదితరులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మీడియాతో కన్వీనర్ బాలేశ్వర గుప్తా మాట్లాడుతూ ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో పూర్తిస్థాయిలో బిజెపి పార్టీ నుంచి అన్ని ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే 10 మండలాల నుంచి ఎంపీటీసీ, జడ్పిటిసి లకు పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తులు ఇవ్వడం కూడా జరిగిందని తెలిపారు. జడ్పీ చైర్మన్ కు కూడా ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతున్నారని తెలిపారు. ప్రతి ఎంపీటీసీ జడ్పిటిసి కోసం పోటీపడే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లుగా తెలిపారు. ఈ దరఖాస్తులను రాష్ట్ర కోర్ కమిటీ, జిల్లా కోర్ కమిటీ పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా కోట్పల్లి మండలంలో కూడా ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు అభ్యర్థులు పోటీపడుతున్నారని వారు నుండి కూడా దరఖాస్తులు తీసుకొని అధిష్టానానికి పంపిస్తున్నట్లుగా తెలిపారు. ఈ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చేందుకు గెలుపు గుర్రాలను ఎంపిక చేసి, అభ్యర్థులను ప్రకటిస్తారని అన్నారు. అదేవిధంగా జడ్పీ చైర్పర్సన్ పీఠం కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు తాండూరు మండలం సంఘం కాలాన్ లో చోటు చేసుకున్న సంఘటన కక్షపూరితమైనది అని, బిజెపి పార్టీ నాయకుల పై కక్ష కట్టారని ఈ విషయాన్ని తమ అధిష్టానన్ని దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు. త్వరలోనే వీటి పరిణామాలకు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో నూతనంగా తాండూరు మండల స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యతలను వడ్ల విజయ్ కుమార్ కు అందిస్తున్నట్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జంటు పల్లి వెంకట్, మరియు ఎస్సీ మోర్చా నాయకులు లాలయ్య,యువ నాయకులు కురువ జగదీష్,కార్యకర్తలు ఉమేష్, కృష్ణ, గోపాల్, తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల మనిషి కాకా వెంకటస్వామి

## ఘనంగా కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు







**మందమర్రి,,అక్టోబర్ 5,ప్రజావినికిడి,**
పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బి 1 క్వార్టర్ వద్ద స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 96వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్ లు మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి పేద ప్రజల మనిషి అని, పేద ప్రజల కోసం హైదరాబాద్ ప్రాంతంలో ఇల్లు లేని వారికి దాదాపు 70 వేల గుడిసెలు వేయించి, గుడిసెల వెంకటస్వామి గా పేరు గడించారని కొనియాడారు. సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి మూసివేసే దశలో ఉన్నప్పుడు సింగరేణిని కాపాడిన గొప్ప నాయకుడు కాకా అని గుర్తు చేశారు. అదే విధంగా సింగరేణి కార్మికులకు రిటైర్మెంట్ అయిన తర్వాత వారికి మరలా ఎలాంటి ఇబ్బందులు కలగవద్దనే ఉద్దేశ్యంతో పెన్షన్ స్కీమును తీసుకువచ్చిన ఘనత కాకా వెంకటస్వామి దని తెలిపారు. కాకా కృషితోనే నేడు పట్టణ ప్రజలకు గోదావరి నీళ్లు అందుతున్నాయని తెలిపారు. అదే విధంగా జైపూర్ పవర్ ప్లాంట్, రామగుండం పెర్టిలైజర్ ఫ్యాక్టరీ తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఈ ప్రాంత అభివృద్ధి కొరకు కాకా వెంకటస్వామి పాటుపడాలని. స్థానిక ప్రజలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ప్రతి ఒక్కరు కాకా వెంకటస్వామి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, పైడిమల్ల నర్సింగ్, పుల్లూరి లక్ష్మణ్, ఎండి జమీల్, ఎండి సుకూర్, కనకం రాజు ఆకారం రమేష్, బూడిద శంకర్ గౌడ్, సట్ల సంతోష్, రాచర్ల గణేష్, ఎర్ర రాజు, మాయ తిరుపతి, బండి శంకర్ గౌడ్, జమల్పూరి నర్సోజి, కడలి శ్రీనివాస్ రావు, అందుగుల లక్ష్మణ్, రెడ్డి ఐలయ్య, చేగుంట శంకరయ్య, జావిద్, వనం నరసయ్య, కొలిపాక సదానందం, వీరు నార లింగయ్య, చంద్రకాంత్, లక్ష్మణ్, వేణు, సురేందర్, రవికిరణ్, చిప్పకుర్తి శశి, శివరామకృష్ణ, ఎండి షరీఫ్, శంకర్, రాంసాని సురేందర్ లు పాల్గొన్నారు.

## కూగిన తిమ్మరాజు చెరువు రివిట్మెంట్ ను పరిశీలించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**అవుకు ,అక్టోబర్ 5,ప్రజావినికిడి,**
బనగానపల్లె నియోజకవర్గంలో అవుకు రిజర్వాయర్ పరిధిలో కుంగిన తిమ్మరాజు చెరువు రీవిట్మెంట్ ను పరిశీలించేను అవుకు రిజర్వాయర్ మరమ్మత్తు పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించి, తగిన సూచనలు, సలహాలు చేయడం జరిగింది. గత కొద్ది కాలంగా అవుకు రిజర్వాయర్ నుంచి చిన్న లీకేజీలతో నీరు బయటకు వస్తుంది. గతంలో ఈ లీకేజ్ ను నిపుణుల బృందం పరిశీలించి ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మరమ్మత్తులకు అత్యవసరంగా రూ. కోటి నిధులు మంజూరు చేసాం. అందులో రూ. 68 లక్షలతో ఇప్పటికే టెండర్లు పిలిచి అగ్రిమెంట్ కూడా పూర్తి చేసాంఈ క్రమంలో గతంలో 1 మీటరు వరకు ఉన్న లీకేజ్.. నేడు 3 మీటర్ల వరకు పెరిగింది. అయితే స్థానిక



ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా భద్రతా చర్యలు చేపడుతున్నాం. ప్రజల భద్రత దృష్టిలో పెట్టుకొని రిజర్వాయర్ నీటిమట్టం 2.8 టిఎంసిలు తగ్గించామని అవసరమైతే ఇంకా తగ్గిస్తామని మంత్రి వెల్లడించారు ఈ సమస్యను సీరియస్ గా తీసుకుని, మరమ్మత్తు పనులను ప్రారంభించి ఈ లీకేజ్ నివారణ చర్యలను చేపడతాం. ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్న క్రమంలో మీడియా కూడా సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటీవల లీకేజ్ పెద్దదైనప్పుడు విజయవాడలో ఉండటంతో అక్కడి నుంచే స్థానికంగా ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేసాను. ప్రజల భద్రత దృష్టిలో పెట్టుకుని రిజర్వాయర్ నీటిమట్టం కూడా తగ్గించమని అధికారులకు సూచించాను.సీఎం చంద్రబాబు , ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.అలాగే గోరుకల్లు రిజర్వాయర్ లో ఇప్పటికే నిండి ఉన్న క్రమంలో.. వచ్చే సీజన్లో రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీరు అందిస్తాం..కాబట్టి రైతులు ఆందోళన చెందవద్దని కోరారు.



## హైదరాబాద్ - విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్..

**హైదరాబాద్ ,అక్టోబర్ 5,ప్రజావినికిడి,**దసరా సెలవులు ముగియడంతో.. గ్రామాల నుంచి హైదరాబాద్ నగరానికి ప్రజలు తిరుగు పయనమయ్యారు. దీంతో హైదరాబాద్ నగరానికి వచ్చే అన్ని రహదారులు వాహనాలతో రద్దీగా మారాయి. మరి ముఖ్యంగా హైదరాబాద్ - విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. కిలోమీటర్ల మేర వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. కార్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రయివేటు వాహనాలు ఒకదాని వెంట మరొకటి బారులు తీరాయి. దీంతో చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా వద్ద రద్దీ నెలకొంది. వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. మరోవైపు ప్రయాణికుల తో ఆర్టీసీ, ప్రయివేటు బస్సులు కిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాలను పోలీసులు క్రమబద్ధీకరిస్తున్నారు.

# తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు.. హెచ్చరించిన వాతావరణశాఖ



**హైదరాబాద్ ,అక్టోబర్ 5,ప్రజావినికిడి** రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకావం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. సోమవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణశాఖ.

## మంత్రి సత్యకుమార్ ను కలిసిన ఎస్పీ సతీశ్ కుమార్

### అభివృది-భద్రతా రంగాల్లో సమిష్టి కృషి చేయాలి - మంత్రి సత్యకుమార్ యాదవ్



**శ్రీ సత్యసాయి ధర్మవరం,,అక్టోబర్ 5,ప్రజావినికిడి,**
సత్యసాయి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సతీశ్ కుమార్ ఆదివారం ధర్మవరం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లాలో ప్రజా సేవా కార్యక్రమాలు, భద్రతా వ్యవస్థ బలోపేతం, ప్రజలతో పోలీసు శాఖ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు వ్యవస్థ ప్రజలకు మరింత చేరువగా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామరస్య వాతావరణం నెలకొల్పే దిశగా అధికారులు కృషి చేయాలని మంత్రి గారు సూచించారు. సత్యసాయి జిల్లా అభివృద్ధి, ప్రజా భద్రతా వ్యవస్థలు పరస్పర సహకారంతో ముందుకు సాగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. కొత్తగా నియమితులైన తమరు ప్రజలతో స్నేహపూర్వక ధోరణిలో వ్యవహరించి, న్యాయపరమైన, బాధ్యతాయుతమైన విధానాలతో జిల్లా భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తారని నమ్ముతున్నాను అని పేర్కొన్నారు. జిల్లా శాంతి భద్రతల పరిరక్షణలో అన్ని శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని మంత్రి గుర్తుచేశారు. అదే సమయంలో ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడంలో పోలీసు శాఖ సానుకూల పాత్ర పోషించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరయ్యారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక




# బీజేపీ ఆఫీస్ బేరర్స్ సమావేశం ఎంపీ కొండా, ఎమ్మెల్యే కాటిపల్లి ఫైర్



**హైదరాబాద్, అక్టోబరు5:** బీజేపీ తెలంగాణ ఆఫీస్ బేరర్స్ సమా వేశం(ఆదివారం) ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగింది. హాట్‌హాట్‌గా ఈ సమావేశం కొనసాగింది. స్థానిక సంస్థల ఎన్నికల వేళ పార్టీలో సమన్వయ లోపంపై మండిపడ్డారు బీజేపీ నేతలు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పార్టీ అధ్యక్షుల తీరుపై చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు.నేతల మధ్య సమన్వయం లేదు..నేతల మధ్య సరైన సమన్వ యం ఎందుకు లేదని ఎంపీ కొండా ప్రశ్నించారు. ప్రజాప్ర తినిధులతో జిల్లా నేతలకు సమన్వయం లేదని మరో ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను అధిగమించి ముందుకె ళ్దామని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు చెప్పుకొచ్చారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా అంశాలపై కమిటీ వేస్తామని రాంచందర్‌రావు తెలిపారు. ఈ నెల 8వ తేదీన స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర స్థాయి విస్తృత సమా వేశం నిర్వహిస్తామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.త్రీ మెన్ కమిటీ.త్రీ మెన్ కమిటీలో జిల్లా ఇన్‌చార్జి, అబ్జర్వర్, జిల్లా అధ్య క్షుడు సభ్యులుగా కమిటీ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి జిల్లాల వారిగా బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. బహిరంగ సభలకు ముఖ్య అతిథులుగా సునీల్ బన్సల్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ కుమార్‌లు ఉండనున్నారు.ప్రణాళికలు రచించాలి: ఎంపీ డీకే అరుణబహి రంగ సభల బాధ్యత పార్టీ జిల్లాల ఇన్‌చార్జ్‌లకి మాత్రమే అప్పగించాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సూచించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక కోసం ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. జిల్లా అధ్యక్షుడు, ఇన్‌చార్జ్, అబ్జర్వర్‌తో త్రిసభ్య కమిటీతో జిల్లాల వారీగా బహిరంగ సభలకు ప్లాన్ చేయాలని ఎంపీ డీకే అరుణ సూచించారు. కనీసం 15 జడ్పీ చైర్మన్‌లు గెలవడమే లక్ష్యంగా బీజేపీ హై కమాండ్ ప్రణాళికలు రచించాలని కోరారు. ఎంపీలు ఉన్న చోట స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా.. మిగతా ప్రాంతాల్లో పార్టీ విస్తరణే లక్ష్యంగా ప్రణాళికలు రచించాలని ఎంపీ డీకే అరుణ సూచించారు.క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలేవీ: ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిమరోవైపు.. ఈ సమావేశంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి కూర్చోలేని సమస్య ఎందుకు వస్తోంది..? అని ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో కూర్చొని కార్యక్రమం డిసైడ్ చేస్తారని.. క్షేత్రస్థాయిలో ఆ కార్యక్రమమే ఎందుకు ఉండదని నిలదీశారు. అలాగే, జిల్లాల్లో పార్టీ నేతల తీరుపై ఎమ్మెల్యే కాటిపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రౌండ్ లెవెల్‌లో పార్టీ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమావేశాలకు రావడం, వెళ్లడమే తమ పనా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలేవీ..? అని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏసీబీ కస్టడీకి ఏడీఈ అంబేద్కర్ పర్మిషన్ ఇచ్చిన కోర్టు




**హైదరాబాద్:** ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ మాజీ ఏడీఈ అంబేద్కర్ అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన చంచల్‌గుడా జైలులో ఉన్నారు. అతడిని ప్రశ్నించేందుకు అవకాశం కల్పించాల్సిందిగా ఏసీబీ అధికారులు పిటిషన్ వేశారు. పిటిషన్‌ను విచారించిన ఏసీబీ కోర్టు అందుకు అనుమతి ఇచ్చింది. నాలుగు రోజుల కస్టడీకి అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.సోమవారం నుంచి నాలుగు రోజులపాటు అంబేద్కర్‌ను ఏసీబీ అధికారులు విచారించబోతున్నారు . సెప్టెంబర్ 16న అంబేద్కర్ నివాసం తోపాటు కార్యాలయాలు, బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. అంబేద్కర్‌కు సంబంధించిన ప్లాట్లు, భవనాలు, భూములను అధికారులు గుర్తించారు. అంబేద్కర్ ఆస్తులకు బహి రంగ మార్కెట్లో సుమారు రూ.200 కోట్లకు పైగా విలువ ఉన్నట్టు గుర్తించారు. ఇబ్రహీం బాగ్, నార్సింగి, మణికొండ ప్రాంతాలలో అంబేద్కర్ విద్యుత్ శాఖ ఏఈ, ఏడీగా విధులు నిర్వర్తి ంచారు.నిందితుడికి సంబంధించిన వ్యక్తి ఇంట్లో రెండు కోట్ల రూపాయల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు ఆదాయానికి మించి ఆస్తులను కూడబెట్టినట్టు తేలడంతో అదుపులోకి తీసుకున్నారు. దీంతో అంబేద్కర్‌ను విధుల నుంచి విద్యుత్ శాఖ తొలగించింది. నాలుగు రోజుల కస్టడీలో ఆస్తులు, ఇతర అంశాలపై అంబేద్కర్‌ను ఏసీబీ అధికారులు ప్రశ్నించనున్నారు.

# రూ.2 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా చెర నుంచి కాపాడిన హైడ్రా



**హైదరాబాద్ :** అత్యంత విలువైన ప్రభుత్వ భూమి అక్రమణల నుంచి విముక్తి పొందింది. శేరిలింగంపల్లి పరిధిలోని కొండాపూర్ సర్వే నంబరు 59లో ఉన్న 57 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనంటూ హైకోర్టు గత నెల 30న కీలక ఉత్తర్వులు జారీ చేయగా.. హైడ్రా అధికారులు ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. శనివారం తెల్లవారుజామున 5 గంటలకు భారీ పోలీసు బందోబస్తు మధ్య రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు, సిబ్బంది ఆక్రమణలపై ఉక్కుపాదం మోపారు. కొండాపూర్‌లోని ఆర్టీఏ కార్యాలయం వెనుక భాగంలో ఖాళీగా ఉన్న స్థలంలో అక్రమంగా వెలిసిన గుడిసెలు, షెడ్లను నేలమట్టం చేశారు. కేవలం నివాస ఆక్రమణలే కాకుండా, స్థానికంగా బోర్లు వేసి ట్యాంకర్లతో నిర్వహిస్తున్న అక్రమ నీటి దందాకు కూడా చెక్ పెట్టారు.హైదరాబాద్‌లోని కొండాపూర్ సర్వే నంబరు 59లో ఉన్న 57 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి విముక్తి చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు హైడ్రా అధికారులు శనివారం భారీ బందోబస్తు మధ్య రూ. 2 వేల కోట్ల విలువైన 57 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా వెలిసిన నివాస, వాణిజ్య ఆక్రమణలను తొలగించారు. అంతేకాకుండా ఆర్టీఏ కార్యాలయం చౌరస్తా నుంచి హైటెక్ సిటీ రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, పాన్ దుకాణాలు వంటి వాణిజ్య ఆక్రమణలను కూడా అధికారులు తొలగించారు. ఈ సర్వే నంబర్ 59లో ఉన్న మొత్తం 57 ఎకరాల భూమిలో గతంలో ఆర్టీఏ కార్యాలయానికి 5 ఎకరాలు, సీఆర్ ఫౌండేషన్‌కు 5 ఎకరాలు, వీకర్ సెక్షన్ కాలనీకి 10 ఎకరాలు, శ్మశాన వాటికకు 3 ఎకరాలు కేటాయించారు. మరో 4 ఎకరాల స్థలం రోడ్డు నిర్మాణంలో పోయిందిప్రస్తుతం ఖాళీగా ఆక్రమణలకు గురైన 18 ఎకరాల విలువైన స్థలాన్ని అధికారులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ స్థలం చుట్టూ కంచె ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. బహిరంగ మార్కెట్‌లో ఈ భూమి విలువ సుమారు రూ. 2 వేల కోట్ల వరకుఅధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ స్థలం తమదేనని 35 ఏళ్లుగా తమ ఆధీనంలో ఉందని కొత్తగూడ గ్రామానికి చెందిన కొందరు స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన అధికారులు, తాము హైకోర్టు ఉత్తర్వుల ప్రకారమే ఈ స్వాధీనం ప్రక్రియ చేపట్టినట్లు స్పష్టం చేశారు. గతంలోనూ హైడ్రా అధికారులు కోట్ల విలువైన ప్రభుత్వభూములను కాపాడి స్వాధీనం చేసుకున్నారు.

# పాంగోలిన్ స్కేల్స్ అక్రమ రవాణా చేస్తున్న ముఠా గుట్టురట్టు




**హనుమకొండ, అక్టోబరు5:** హనుమకొం డ లో హైదరాబాద్ యూనిట్ డైరెక్ట రేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికా రులు (ఆదివారం) సోదాలు నిర్వహిం చారు. అక్రమంగా అలుగు పొలుసు లని (పాంగోలిన్ స్కేల్స్) రవాణా చేస్తున్న నలుగురు నిందితులని అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి మొత్తం 6.53 కిలోల అలుగు పాంగోలిన్ స్కేల్స్‌ని సీజ్ చేశారు పోలీసులు. అలు గులని వేటాడి వాటి చర్మంపై ఉండే పొలుసులని వేరు చేస్తున్నారు నిందితులు. వీటికి భారీ డిమాండ్ ఉండటంతో ఆగ్నేయాసియా దేశాలకు ఎగుమతి చేస్తున్నారు నిందితులు. ఔషధాల తయారీలో ఈ అలుగు పొలుసులని వినియోగిస్తున్నారు. వైల్డ్ లైఫ్ చట్టం ప్రకారం అలుగులని వేటాడటం నేరమని పోలీసులు హెచ్చరించారు. డీఆర్ఐ అధికారులు నలుగురు నిందితులని అదుపులోకి తీసుకొని హనుమకొండ అటవీ అధికారులకు అప్పగించారు.

# పత్తి కొనుగోళ్లపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన



**హైదరాబాద్ :**తెలంగాణలో వారంలోగా సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభించే ందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ విషయంలో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవ హరిస్తుందని తెలిపారు. పత్తి కొనుగోళ్ల అంశంపై శనివారం తన నివాసంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు సీసీఐ టెండ ర్లలో పాల్గొనకపోవడం వల్ల తలెత్తిన సమస్యల పరిష్కారంపై ప్రధానంగా చర్చించారు.వచ్చే వారం రోజుల్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభించాల్సిందేనని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు స్పష్టం చేశారు. పత్తి కొనుగోళ్ల సమస్యను పరిష్కరించేందుకు ఈ నెల 6వ తేదీన మరోసారి సీసీఐ సీఎండీ, కాటన్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో సమావేశం కానున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా రైతులు అనుకున్నంత మేర పంట దిగుబడులు సాధించలేకపోయారు. ఈ నేపథ్యంలో అన్నదాతల ప్రయోజనాలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే ప్రభుత్వం ఉపేక్షించదని ఆయన గట్టిగా హెచ్చరించారు.పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో మిల్లర్లు టెండర్లు వేయడానికి ముందుకు రాకపోవడం వెనుక ఉన్న అభ్యంతరాలను మంత్రి వివరించారు. ఈ సమస్యను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. లింట్ శాతం, ఎల్-1 స్లాట్ బుకింగ్ ఏరియా మ్యాపింగ్ వంటి నిబంధనలపై మిల్లర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ అంశాలపై గతంలో రెండు దఫాలు సీసీఐ అధికారులు, మిల్లర్లతో సమావేశాలు నిర్వహించారు. గత సీజన్‌లో అనుసరించిన విధానాలనే ఈ ఏడాది కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సీసీఐకి సూచించింది.దీనిపై స్పందించిన సీసీఐ అధికారులు, ఈ ఏడాది కొత్తగా తీసుకొచ్చిన నిబంధనల్లో ముఖ్యంగా లింట్ శాతం, మరికొన్ని నిబంధనల్లో కొంతమేర సడలింపులు ఇస్తామని, మిగతా నిబంధనలు యథాతథంగా అమలు చేస్తామని మంత్రికి వివరించారు. ఈ చర్యల ద్వారా మిల్లర్లు టెండర్లలో పాల్గొనేలా చేసి, పత్తి కొనుగోళ్లను త్వరగా ప్రారంభించి రైతులకు మద్దతు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది.

# కాంగ్రెస్ అంటేనే మోసం! మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మండిపడ్డారు. మంథని పట్టణంలోని రాజగృహాలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో కలిసి కాగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ.. కాంగ్రెస్ బాకీ పడ్డ హామీలను "కాంగ్రెస్ బాకీ కార్డు"తో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిద్దామన్నారు. ఎన్నికలకు ముందు అలవికాని ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఇచ్చి, అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని 22 నెలలు గడుస్తున్నా ఒక్క పథకమూ సక్రమంగా నెరవేర్చకుండా.. వాటి ఊసే ఎత్తకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది అని ధ్వజమెత్తారు.అడ్డగోలు హామీలతో, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, కాంగ్రెస్ ఒక్కొక్కరికి ఎంత బాకీ ఉందో చెప్పడానికి ఈ "కాంగ్రెస్ బాకీ కార్డు" బ్రహ్మాస్త్రంలా పని చేస్తుంది. ఈ కాంగ్రెస్ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి చైతన్యవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ ఎవరికి



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో ఉపఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ముఖ్యంగా ప్రతిష్ఠాత్మకమైన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది. ఈ స్థానానికి అభ్యర్థిని ఖరారు చేసే ప్రక్రియ దాదాపు తుది దశకు చేరుకుంది.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభాగం నలుగురు కీలక నేతలతో కూడిన ఫైనల్ జాబితాను సిద్ధం చేసింది. ఈ జాబితాను తుది నిర్ణయం కోసం ఏఐసీసీ (అఖిల భారత కాంగ్రెస్ కమిటీ) కి పంపించినట్లు తెలుస్తోంది. షార్ట్‌లిస్టులో ఉన్న పేర్లు పార్టీలో ఉన్న బలమైన బీసీ నేతల ప్రాతినిధ్యాన్ని, స్థానిక పట్టును సూచిస్తున్నాయి.జాబితాలో ఎవరెవరు ఉన్నారంటేనవీన్ యాదవ్, సీఎన్ రెడ్డి, బొంతు రామ్మోహన్ అండ్ అంజన్‌కుమార్ యాదవ్. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకం, ఎందుకంటే ఇది హైదరాబాద్ నగరంలో పార్టీ పట్టును మరింత పటిష్ఠం చేస్తుంది.బఇక జూబ్లీహిల్స్‌లో ప్రధాన ప్రత్యర్థిగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఉంది. గత ఎన్నికలలో ఈ స్థానాన్ని గెలుచుకున్న బీఆర్ఎస్, ఈసారి కూడా తమ ప్రాబల్యాన్ని నిలుపుకోవాలని చూస్తోంది.దీనిలో భాగంగానే బీఆర్ఎస్ నుంచి మాగంటి ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్లపై నెలకొన్న న్యాయ వివాదం కారణంగా రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత పెరిగింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కావడం.. ఈ ఎన్నికల షెడ్యూల్‌పై ప్రభావం చూపుతుందనే ఆందోళన ఉంది. ఈ నేపథ్యంలో.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఢిల్లీ పర్యటనకు వెళ్లడం అత్యంత ముఖ్యమైన పరిణామం. వారు ఢిల్లీలోని సీనియర్ న్యాయవాదులను కలిసి, సుప్రీంకోర్టులో ఈ రిజర్వేషన్ల అంశంపై బలమైన వాదనలు వినిపించేలా చర్చలు జరుపుతారు. బీసీలకు అధిక రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా.. స్థానిక ఎన్నికలలో ఆ వర్గం మద్దతును గెలుచుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వ్యూహాన్ని అమలు చేస్తోంది.

# హైదరాబాద్ -విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్



**హైదరాబాద్ :** దసరా సెలవులు ముగియడంతో.. గ్రామాల నుంచి హైదరాబాద్ నగరానికి ప్రజలు తిరుగు పయనమయ్యారు. దీంతో హైదరాబాద్ నగరానికి వచ్చే అన్ని రహదారులు వాహనాలతో రద్దీగా మారాయి. మరి ముఖ్యంగా హైదరాబాద్ %-% విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. కిలోమీటర్ల మేర వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.కార్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రయివేటు వాహనాలు ఒకదాని వెంట మరొకటి బారులు తీరాయి. దీంతో చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా వద్ద రద్దీ నెలకొంది. వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. మరోవైపు ప్రయాణికులతో ఆర్టీసీ, ప్రయివేటు బస్సులు కిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాలను పోలీసులు క్రమబద్ధీకరిస్తున్నారు.

# 94 వైన్ షాపుల కొరకు కేవలం ఒక్కటే దరఖాస్తు ఎక్కడంటే



**కరీంనగర్ జిల్లా :**కరీంనగర్ జిల్లా లో 94 వైన్ షాపుల లైసెన్స్‌ల కోసం ఎక్సైజ్ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్‌కు వ్యాపారుల నుంచి స్పందన కరువైంది. తొమ్మిది రోజుల్లో కేవలం ఒక్క దరఖాస్తు మాత్రమే అందింది. రూ. 3 లక్షల దరఖాస్తు ఫీజు పెంపు, బీసీ రిజర్వేషన్లపై కోర్టు తీర్పు కారణంగా స్థానిక ఎన్నికల నిర్వహణపై ఉన్న సందేహాలే ప్రధాన కారణమని భావిస్తున్నారు. ఈ నెల 18 వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగనుంది. తెలంగాణ రాష్ట్రంలో మద్యం దుకాణాల కొత్త లైసెన్స్‌ల జారీ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో.. ఎక్సైజ్ శాఖ అంచనాలకు భిన్నంగా దరఖాస్తుల సంఖ్య తక్కువగా ఉంది. ఈ పరిస్థితికి అనేక రాజకీయ, ఆర్థిక కారణాలు ఉన్నాయని తెలుస్తోంది.కరీంనగర్లో మద్యం లైసెన్స్‌లకు తగ్గిన స్పందనకరీంనగర్ ఎక్సైజ్ శాఖ జిల్లా పరిధిలోని మొత్తం 94 వైన్ షాపుల నిర్వహణ కోసం సెప్టెంబర్ 26న నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే.. తొమ్మిది రోజుల గడువు ముగిసినప్పటికీ, శనివారం వరకు కేవలం ఒక్క దరఖాస్తు మాత్రమే అందింది. ఇల్లందకుంటలో గెజిట్ నంబర్ 93 కోసం ముష్యం కాశీనాథం అనే వ్యక్తి రూ. 3 లక్షల చలాన్‌తో లైసెన్స్ కోసం దరఖాస్తు సమర్పించారు. దరఖాస్తుల స్వీకరణకు అక్టోబర్ 18వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉన్నప్పటికీ, వ్యాపారులు వేచి చూసే ధోరణిని అనుసరిస్తున్నారు. దీనికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయని అధికారులు, విశ్లేషకులు భావిస్తున్నారు.ఫీజు పెరుగుదల:గతంలో రూ. 2 లక్షలు ఉన్న దరఖాస్తు ఫీజును ఈసారి రూ. 3 లక్షలకు పెంచారు. ఈ మొత్తం, లైసెన్స్ దక్కినా దక్కకపోయినా తిరిగి చెల్లించరు. దరఖాస్తుదారులపై ఈ అదనపు ఆర్థిక భారం పడటం కూడా స్పందన తగ్గడానికి ఒక కారణంగా భావిస్తున్నారు.స్థానిక ఎన్నికల ఉత్కంఠ:స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటికీ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అక్టోబర్ 6న న్యాయస్థానం ఇచ్చే తీర్పు కోసం వ్యాపారులు ఎదురుచూస్తున్నారు. కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చి, డిసెంబర్ 1లోగా ఎన్నికలు పూర్తయితే.. కొత్త లైసెన్స్‌దారులకు (2025-27 కాలానికి) స్థానిక ఎన్నికల సమయంలో మద్యం అమ్మకాలు ఉండవని.. దీనివల్ల వ్యాపారంపై ప్రభావం పడుతుందనే సంశయం కొందరిలో ఉంది.కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ అర్బన్ (21), కరీంనగర్ రూరల్ (26), తిమ్మాపూర్ (14), హుజురాబాద్ (17), జమ్మికుంట (16) ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో మొత్తం 94 వైన్స్ ఉన్నాయి. వీటిలో ఎక్సైజ్ ట్యాక్స్ ఆధారంగా రూ. 50 లక్షలు (11), రూ. 55 లక్షలు (40), రూ. 65 లక్షలు (43) పరిధిలోని దుకాణాలు ఉన్నాయి.సామాజిక రిజర్వేషన్ల విషయానికొస్తే.. ఈ 94 వైన్స్‌లో గౌడ కులస్థులకు 17 షాపులు, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వారికి తొమ్మిది షాపులు రిజర్వ్ చేశారు. ఈ కోటా ద్వారా దరఖాస్తు చేసే వారు.. స్థానిక ఎన్నికల వ్యవహారం తేలిన తర్వాత దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.దరఖాస్తు ఫారాలను ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వీటిని కరీంనగర్‌లోని అర్బన్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలోని ఐదు ప్రత్యేక కౌంటర్లలో, లేదా హైదరాబాద్‌లోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో కూడా సమర్పించవచ్చు. లైసెన్సారుల ఎంపిక ప్రక్రియ అక్టోబర్ 23వ తేదీన కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలోని ఆడిటోరియంలో లాటరీ ద్వారా జరుగుతుంది.

# భావితారలకు భరోసానిస్తూ

## భారత క్రికెట్‌పై ముద్ర వేస్తున్న అగార్కర్



భారత క్రికెట్‌లో ఎందరో చీఫ్ సెలెక్టర్లను చూశాం. కానీ, సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన వాళ్లు మాత్రం కొందరే. ప్రస్తుతం ప్రధాన సెలెక్టర్ పదవిలో ఉన్న అజిత్ అగార్కర్ కచ్చితంగా రెండో కోవకే చెందుతాడు. ప్రతిసారి స్క్వాడ్ ఎంపికలో తనదైన ముద్ర వేస్తున్నాడీ మాజీ పేసర్. ఇంగ్లండ్ పర్యటనకు స్క్వాడ్ ఎంపిక నుంచి ఆసియా కప్ . ఇప్పుడు ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ వరకూ అతడు తనదైన పంథాను కొనసాగిస్తున్నాడు. సీనియర్లకు చెక్ పెడుతూ భావితారలకు భరోసానిచ్చేలా స్క్వాడ్ ఎంపిక ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించాలంటే కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవని చెప్పకనే చెబుతున్నాడు అగార్కర్. అందుకే.. తన నిర్ణయాలను కొంతమంది విమర్శించినా.. టీమిండియా ప్రయోజనాలే తనకు ముఖ్యమని మొండిగా ముందుకు వెళ్తున్నాడు అతడు. మాజీ పేసర్ అయిన అగార్కర్ 2023 జూలై 4న చీఫ్ సెలెక్టర్ పదవి చేపట్టాడు. అప్పటి నుంచి అతడి ప్రతి నిర్ణయం సీనియర్లను ఆశ్చర్యపరిచేలా.. జూనియర్లకు అవకాశాలు కల్పించేలా ఉంటోంది. హెడ్‌కోచ్ గౌతం గంభీర్ సలహాలు, సూచనల్ని పాటిస్తూనే.. జట్టుకు ఉపయోగపడే ఆటగాళ్లను మాత్రమే తీసుకుంటున్నాడు అగార్కర్.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27ను దృష్టిలో పెట్టుకొని ఇంగ్లండ్ పర్యటనకు కొత్త కెప్టెన్ అవసరమని భావించిన అతడు. సీనియర్లు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీలకు సంకేతాలు ఇచ్చాడు. దాంతో.. వారిద్దరూ ఒకరివెంట ఒకరు సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. హిట్‌మ్యాన్, విరాట్ టెస్టులకు అల్విదా చెప్పడంలో చీఫ్ సెలెక్టర్, హెడ్‌కోచ్ పాత్ర ఉందనే విమర్శలు వచ్చినా అగార్కర్ వెనక్కి తగ్గలేదు. యువకుడైన శుభ్‌మన్ గిల్‌కు సారథ్యం అప్పగిస్తూ స్క్వాడ్‌ను ప్రకటించింది అతడి నేతృత్వంలోనే సెలెక్టర్లు. సీనియర్ల గైర్హాజరీలో గిల్ సమర్ధంగా జట్టును నడిపించగా. టీమిండియా సిరీస్‌ను సమం చేసింది.ఇక టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఆసియా కప్ కోసం పొట్టి క్రికెట్ వీరులకే పట్టం కట్టాడు అగార్కర్. ఒకప్పటి సారథి హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, సంజూ శాంసన్‌లను తీసుకోవడమే కాదు.. గిల్‌ను ఓపెనర్‌గా ఎంపిక చేశాడు. అనంతరం.. వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు స్క్వాడ్ ఎంపికలోనూ తనమార్క్ చూపించాడు అగార్కర్. ఇంగ్లండ్ గడ్డపై విఫలమైన కరుణ్ నాయర్ పై వేటు వేసి. పునరాగమనం కోసం నిరీక్షిస్తున్న షమీని పక్కన పెట్టేశాడు. నాయర్ స్థానంలో కుర్రాడు దేవ్‌దత్ పడిక్కల్‌కు ఛాన్స్ ఇవ్వడంతో పాటు, సాయిసుదర్శన్‌కు మరోమారు కొనసాగించాడు. శనివారం ఆస్ట్రేలియా పర్యటనకు స్క్వాడ్‌ను ప్రకటించిన సెలెక్టర్లు రోహిత్ శర్మకు షాకిస్తూ గిల్‌ను వన్డే కెప్టెన్‌ను చేశారు.ప్రపంచకప్ లక్ష్యంగారెండేళ్లలో వన్డే ప్రపంచకప్ ఉన్నందున రోహిత్‌ను కాదని.. గిల్‌కే పగ్గాలు అప్పగించింది అగార్కర్ బృందం. టెస్టుల్లో సమర్థుడైన నాయకుడిగా నిరూపించుకున్న గిల్.. వన్డేల్లోనూ టీమిండియాకు బెస్ట్ కెప్టెన్ అవుతడాని భావించడమే అందుకు కారణం. దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ సన్నద్ధతకు గిల్‌కు సమయం కావాలి కాబట్టి.. ఆసీస్ సిరీస్‌తోనే అతడికి బాధ్యతలు ఇవ్వడం మంచిదని అతడు అనుకొని ఉంటాడు.

## ప్రపంచకప్ కొట్టాడు 34 సిక్సర్లు, 12 ఫోర్లతో ట్రిపుల్ సెంచరీ బాదేశాడు




ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్ అక్టోబర్ 4, 2025న ప్రాటెన్ పార్క్‌లో జరిగింది. ఇందులో వెస్ట్రన్ సబర్బ్స్ మొదట బ్యాటింగ్ చేసింది. జట్టుకు ఓపెనర్లు ఇద్దరూ మొదటి వికెట్‌కు 70 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 10వ ఓవర్‌లో కట్లర్ అవుట్ కాగా.. హర్జాస్ సింగ్ మూడో స్థానంలో బరిలోకి దిగాడు. క్రీజులోకి వచ్చిన ఫస్ట్ బంతి నుంచే ప్రత్యర్థి బౌలర్లపై విధ్వంసం సృష్టించాడు. ఇన్నింగ్స్ 20వ ఓవర్‌లో 33 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. ఆ తర్వాత తన పేలుడు ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. కేవలం 141 బంతుల్లో 314 పరుగులు చేశాడు.హర్జాస్ సింగ్ తన సెంచరీని చేరుకోవడానికి 74 బంతులు తీసుకున్నాడు. ఇక ఆ తర్వాత వరుసగా సిక్సర్లతో ఊచకోత కోశాడు. కేవలం 103 బంతుల్లోనే అద్భుతమైన డబుల్ సెంచరీ సాధించాడు. ఆపై 29 బంతుల్లోనే మరో సెంచరీని పూర్తి చేసి.. మొత్తంగా 132 బంతుల్లో 301 పరుగులు చేశాడు. ఈ చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో 34 సిక్సర్లు, 12 ఫోర్లు ఉన్నాయి. హర్జాస్ సింగ్ ట్రిపుల్ సెంచరీతో.. వెస్ట్రన్ సబర్బ్స్ నిర్ణీత ఓవర్లలో ఐదు వికెట్లకు 483 పరుగులు చేసింది.అసలు ఎవరీ హర్జాస్ సింగ్.ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు 2024లో ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌ను గెలుచుకుంది. భారత్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో, హర్జాస్ సింగ్ అర్ధసెంచరీతో ఆస్ట్రేలియాను ఫైనల్స్‌లో అత్యధిక స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ సమయంలో హర్జాస్ సింగ్ 64 బంతులు ఎదుర్కొని 55 పరుగులు చేసి ఆస్ట్రేలియాను 253 పరుగులు చేయడంలో సహాయపడ్డాడు. హర్జాస్ సింగ్‌కు భారత్‌తో ప్రత్యేక బంధం ఉంది. అతని కుటుంబం 24 సంవత్సరాల క్రితం చండీగఢ్ నుంచి ఆస్ట్రేలియాకు వచ్చింది

# చివరిరోజు 4 పతకాలు

### ప్రపంచ పారా అథ్లెటిక్స్ -సిమ్రన్, ప్రీతి, నవ్‌దీపకు రజతాలు

### మొత్తంగా భారత్ ఖాతాలో 22 మెడల్స్



న్యూఢిల్లీ: ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్స్‌షిప్పను భారత్ ఘనంగా ముగించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 22 పతకాలు (6 స్వర్ణ, 9 రజత, 7 కాంస్య) సాధించి పదో స్థానంలో నిలిచింది. పోటీలకు చివరి రోజైన ఆదివారం మరో మూడు రజతాలు, కాంస్యం భారత్ ఖాతాలో చేరాయి. సిమ్రన్ శర్మ, ప్రీతి పాల్ చాంపియన్‌షిప్పలో రెండో పతకాన్ని సొంతం చేసుకొన్నారు. మహిళల 200 మీటర్ల టీ12 ఫైనల్లో సిమ్రన్ 24.46 సెకన్ల టైమింగ్‌తో రజతం సాధించింది. ఇప్పటికే 100 మీ. టీ12 కేటగిరీలో సిమ్రన్ స్వర్ణం నెగ్గిన సంగతి తెలిసిందే. ఇక, మహిళల 100 మీటర్ల టీ35 ఫైనల్లో 14.33 సెకన్లలో రేస్ పూర్తి చేసిన ప్రీతి రజతం దక్కించుకొంది. ఇదివరకే 200 మీ. టీ35 రేస్‌లో పాల్ కాంస్యం సాధించింది.పురుషుల జావెలిన్ త్రో ఎఫ్41 కేటగిరీలో 45.46 మీటర్ల దూరం విసిరిన నవ్‌దీప్ రెండో స్థానంతో రజతం అందుకొన్నాడు. పురుషుల 200 మీటర్ల టీ44 విభాగంలో సందీప్ 23.60 సెకన్ల టైమింగ్‌తో కాంస్యం సాధించాడు. బ్రెజిల్ 44 (15 స్వర్ణ, 20 రజత, 9 కాంస్య) పతకాలతో టాప్‌లో నిలవగా.. చైనా 52 (13-22-17), ఇరాన్ 16 (9-2-5) మెడల్స్‌తో రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి.

# వెలుగులు చిమ్మిన వెండి




గత నెలలో 19 శాతం పెరిగిన ధరలు ధరల పెరుగుదలలో పసిడి, వెండిలు నువ్వా..నేనా అన్నట్టు పోటీపడుతున్నాయి. ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న వీటి ధరల కారణంగా సామాన్యుడు జంకుతున్నారు. గత నెలలో అయితే రెండంకెల స్థాయిలో పుంజుకున్నాయి. దీంట్లో వెండి మరో అడుగుముందుకేసి 19 శాతం ఎగబాకింది. సెప్టెంబర్ 1న రూ.1.26 లక్షల స్థాయిలో ఉన్న కిలో వెండి అదే నెలచివరి నాటికి రూ.1,50,500కి ఎగబాకింది. అంటే కేవలం 30 రోజుల్లోనే కిలో వెండి ఏకంగా రూ.24,500 ఎగబాకినట్టు అయింది. ఇటీవలకాలంలో ఒకే నెలలో ఇంతటి స్థాయిలో ఎగబాకడం ఇదే తొలిసారి కావడం విశేషం. వెండికి పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతోపాటు ముఖ్యంగా సౌర విద్యుత్, టెక్నాలజీ రంగాల నుంచి డిమాండ్ అంతకంతకు పెరుగుతుండటం కూడా ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోవడానికి ప్రధాన కారణమని సర్వేలు వెల్లడిస్తున్నాయి. వెనుకంజలో పుత్తడిబంగారం స్పీడ్‌కు బ్రేక్‌లు పడ్డాయి. వెండి ధరలతో పోలిస్తే పుత్తడి స్వల్పంగా ఎగబాకింది. గత నెలలో పదిగ్రాముల గోల్డ్ ధర రూ.14,330 లేదా 13.56 శాతం ఎగబాకింది. గత నెల మొదట్లో రూ.1,05,670గా ఉన్న పదిగ్రాముల ధర చివరి నాటికి రూ.1,20,000కి చేరుకున్నది. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం, అమెరికా షట్‌డౌన్‌తో మదుపరులు తమ పెట్టుబడులను ఈక్విటీ మార్కెట్ల నుంచి పుత్తడి మార్కెట్లకు తరలించడంతో వీటి ధరలు అధికమయ్యాయని కమోడిటీస్ మార్కెట్ విశ్లేషకులు వెల్లడించారు. దేశీయంగా అమ్ముడవుతున్న వెండిలో 60-70 శాతం ఇండస్ట్రియల్ వినిమయానికి వినియోగిస్తున్నారు.అలాగే సౌర ప్యానెల్ అప్లికేషన్లు అధికంగా ఉండటం, 2024లో 232 మిలియన్ ఔన్స్‌ల డిమాండ్ రావడం కూడా మరో కారణం. ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, విద్యుత్‌తో నడిచే వాహనాలు కూడా ఉన్నాయని వెంచర్ హెడ్ ఎన్ఎస్ రామస్వామి తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ప్రస్తుతం ఔన్స్ గోల్డ్ ధర 3,871.81 డాలర్ల స్థాయిలో కదలాడుతున్నది. రెండు రోజుల క్రితం గోల్డ్ ధర రికార్డు స్థాయి 3,896.74 డాలర్లు పలికిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో వెండి కూడా శాతం అధికమై 47.75 డాలర్లు పలికింది.

# డీమార్ట్‌లో అద్భుతమైన ఆఫర్లు




విజయదశమి సందర్భంగా తన కస్టమర్ల కోసం ప్రత్యేక దసరా ప్రత్యేక ఆఫర్‌ను తీసుకువచ్చింది. ఎంపిక చేసిన స్టోర్స్‌లో దాని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో వివిధ వస్తువులపై భారీ తగ్గింపులను ప్రకటించింది. ఈ ప్రత్యేక ఆఫర్‌లో అత్యంత ఆకర్షణీయమైన భాగం కిరాణా విభాగంలో 20 శాతం నుండి 30 శాతం తగ్గింపు. బియ్యం, గోధుమలు, నూనె, పప్పులు వంటి రోజువారీ నిత్యావసరాలు ఇప్పుడు గతంలో కంటే రూ. 10 నుండి 20 ధరకు చౌకగా లభిస్తాయి. ఉదాహరణకు 5 కిలోల బాస్మతి బియ్యం కేవలం రూ. 350కే లభిస్తాయి, 10 లీటర్ల నూనె రూ. 1,100కే లభిస్తుంది. పాల ఉత్పత్తులపై 15 శారోజువారీ నిత్యావసరాలు ఇప్పుడు గతంలో తం తగ్గింపు ఉంది. అమూల్ పెరుగు లేదా పన్నీర్ ఇప్పుడు బడ్జెట్‌లో సరిపోతాయి. పండ్లు, కూరగాయలపై అదనంగా 10 శాతం తగ్గింపుతో ప్రతిదీ చౌక ధరకు లభిస్తుంది. గృహాలంకరణ వస్తువులు, పండుగకు సిద్ధం చేసే పూజా వస్తువులపై 25 శాతం నుండి 40 శాతం వరకు తగ్గింపు ఉంది. రంగురంగుల దీపాలు, మంగళ కలశం, పువ్వులు, ధూపం కర్రలు, కొత్త కుండలు ఇప్పుడు సగం ధరకే లభిస్తాయి. ముఖ్యంగా స్టెయిన్‌లెస్ స్టీల్ ప్లేట్లు, గిన్నెలు 30 శాతం చౌకగా, ప్లాస్టిక్ పూజా ప్లేట్లు 50 శాతం చౌకగా ఉంటాయి. బట్టలపై 20 శాతం తగ్గింపు, పురుషులకు చొక్కాలు, ప్యాంటులపై 15 శాతం చౌకగా ఉంటాయి. పిల్లల కోసం కొత్త దుస్తుల శ్రేణి ఉంది. ఈ ఆఫర్ వ్యక్తిగత సంరక్షణ వస్తువులకు కూడా ప్రత్యేకమైనది. సబ్బు, షాంపూ, టూత్‌పేస్ట్ వంటి వస్తువులపై 20 శాతం తగ్గింపు, లిక్విడ్ హ్యాండ్ వాష్ 73 శాతం వరకు చౌకగా ఉంటుంది.హోం ఎలక్ట్రానిక్స్ లాగానే, మీరు బ్లెండర్లు లేదా మిక్సర్లపై అదనంగా 10 శాతం తగ్గింపు పొందుతారు. మీరు యాప్ నుండి ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే ఉచిత డెలివరీ సౌకర్యం, 5 శాతం అదనపు క్యాష్‌బ్యాక్ కూడా ఉంది. కస్టమర్ల నుండి ఆకస్మిక స్పందన వచ్చింది, స్టాక్ నాలుగు రోజుల్లో అయిపోయే అవకాశం ఉంది. ఈ ఆఫర్ పరిమిత కాలం మాత్రమే. వివరాలను తనిఖీ చేసి, మీ సమీపంలోని బ్రాంచ్‌లో లేదా క్లిక్ చేయడం ద్వారా కొనుగోలు చేయండి.

# జీర్ణ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా




మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే, మీకు మంచి జీర్ణక్రియ ఉండాలి. కానీ నేటి కాలంలో జీర్ణక్రియ సరిగా లేకపోవడం, మలబద్ధకం ఒక సాధారణ సమస్యగా మారాయి. మలబద్ధకం శరీరంలో అనేక వ్యాధులకు కారణమవుతుంది. మలబద్ధకం శరీరంలోని అనేక అవయవాలకు హాని కలిగిస్తుంది. ఇది చాలా కాలం పాటు కొనసాగితే, అది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. మలబద్ధకాన్ని నివారించడానికి, ప్రజలు అనేక రకాల మందులు, పౌడర్లను తీసుకుంటారు. కొన్ని పౌడర్లు ఉపశమనం కలిగిస్తాయి. అదేవిధంగా పతంజలి దివ్య చూర్ణం మలబద్ధకం, గ్యాస్ సమస్యల నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది. పతంజలి తన పరిశోధనలో ఈ వాదనను చేసింది. పరిశోధన ప్రకారం ఈ పౌడర్ మలబద్ధకం, గ్యాస్, కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం నుండి ఉపశమనం పొందగలదు.ఈ పొడిని సహజ మూలికల నుండి తయారు చేస్తారు. ఇందులో సెన్నా, ఇంగువ, పొడి అల్లం, గులాబీ రేకులు, రాతి ఉప్పు వంటి ఔషధ మూలికలు ఉంటాయి. ఈ మూలికలు కలిసి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. పతంజలి ప్రకారం, సెన్నా, కలదాన వంటి మూలికలు ప్రేగులను సక్రియం చేస్తాయి, కడుపును శుభ్రపరుస్తాయి. ఈ పొడి గ్యాస్, కడుపు నొప్పికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆసాఫోటిడా, ఎండిన అల్లం జీర్ణక్రియన మెరుగుపరుస్తాయి, ప్రేగులను శుభ్రపరుస్తాయిదివ్య చూర్ణాన్ని ఎలా తినాలిపతంజలి ప్రకారం పడుకునే ముందు ఒక టీస్పూన్ పొడిని గోరువెచ్చని నీటితో తీసుకోవాలి. మీ వైద్యుడి సలహా ప్రకారం మోతాదును పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. కానీ వైద్యుడిని సంప్రదించకుండా ఎప్పుడూ పొడిని తీసుకోకండి. అలా చేయడం హానికరం కావచ్చు.ఈ విషయాలను గుర్తుంచుకోండి ప్రతిరోజూ ఎక్కువసేపు నిరంతరం తినకండి, లేకుంటే శరీరం దానిపై ఆధారపడవచ్చు.గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు లేదా గుండె రోగులు డాక్టర్ సలహా లేకుండా దీనిని తీసుకోకూడదు.మీకు కడుపు నొప్పి, బలహీనత లేదా ం మానేయండి.కారణందానిని తినవద్దు.

# దీపావళికి ముందు పండగలాంటి వార్త




భారతీయ మహిళలకు బంగారం అన్నా, బంగారు ఆభరణాలు అన్నా ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పండగలు, వివాహాది శుభకార్యాలు, ఇతర వేడుకల సమయాల్లో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసి ధరించేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇది వారి అందాన్ని పెంచుతుందని భావిస్తుంటారు. అలాగే బంగారం అంటే సమాజంలో హోదాను కూడా ప్రతిబింబిస్తుంది. అందుకే వీలైనంత ఎక్కువ ధరించాలని ఆరాట పడుతుంటారు. బంగారం అలంకరణకే కాకుండా పెట్టుబడికి కూడా మంచి సాధనంగా ఉంది. అందుకే ఇటీవలి కాలంలో దీనికి డిమాండ్ భారీగా పెరిగింది. ప్రస్తుతం బంగారం ధర ఆల్‌టైమ్ రికార్డ్ స్థాయికి చేరింది. తులం బంగారం కొనాలంటే అక్షరాల లక్షపైనే పెట్టాల్సిన పరిస్థితి ఉంది. దీంతో బంగారం కొనాలంటేనే భయపడాల్సిన రోజులు వచ్చేశాయి. అయితే ఈ పరిస్థితి మరెంతో కాలం ఉండదని బంగారం ధర భారీగా తగ్గి, ఇప్పుడు ధరకు సగం ధరకే లభిస్తుందని మర్కెట్ నిపుణుడు స్మిత్ తక్కర్ అంచనా వేశారు.గోల్డ్స్ రేట్స్ ఏకంగా 44 శాతం వరకు పడిపోయే అవకాశం ఉందని ఆయన అన్నారు. అయితే ఈ తగ్గుదల ఎప్పటి వరకు జరుగుతుందో అనేది ఆయన కచ్చితంగా చెప్పలేదు. కానీ, దీపావళికి ముందు ఇంత భారీ తగ్గింపు విషయం వింటుంటే మాత్రం హాయిగా అనిపిస్తుంది. అయితే ఈ తగ్గింపు ఆయన అంచనా ప్రకారం జరిగి బంగారం కొనుగోలు దారులకు మంచిదే కానీ, ఇప్పటికే బంగారంపై పెట్టుబడి పెట్టిన వారికి మాత్రం తీవ్ర నష్టాలు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఆయన అంచనా దృష్ట్యా ఇప్పటికైతే బంగారంపై పెట్టుబడి పెట్టడం అంత మంచి పని కాదని స్మిత్ తక్కర్ అంటున్నారు. పెరుగుతున్న వడ్డీ రేట్లు, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు బంగారం ధర భారీగా తగ్గేందుకు కారణం అవుతాయని ఆయన విశ్లేషించారు. రిటైల్ ఇన్వెస్టర్లు ఈ రిస్క్‌లను గమనించాలని హెచ్చరించారు.





# నాగశౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తిక్' టీజర్ వచ్చేది అప్పుడే.!

యువ హీరో నాగశౌర్య ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. గతంలో ఆయన నటించిన పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఎలాగైన హిట్ కొట్టాలానే కసితో ఉన్నాడు. ఈ క్రమంలోనే వరుస సినిమాలను ఓకే చేస్తున్నాడు. ఈ క్రమంలోనే కొత్త దర్శకుడు రామ్ దేశిన డైరెక్షన్‌లో నాగశౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తిక్' అనే ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నాడు. శ్రీవైష్ణవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే తాజాగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా టీజర్‌ను రేపు ఉదయం 11.57 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

# ఓటీటీలోకి 'త్రిబాణధారి బార్బరిక్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!




నటులు సత్యరాజ్, ఉదయభాను, వశిష్ఠ ఎన్.సింహ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం త్రిబాణధారి బార్బరిక్. ఈ సినిమాకు మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించగా.. సత్యం రాజేశ్, సాంచీ రాయ్, వీటీవీ గణేశ్, క్రాంతి కిరణ్, మేఘన తదితరులు కీలక పాత్రల్లో నటించారు. విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించగా ఇన్‌ఫ్యూజన్ బ్యాండ్ సంగీతం అందించింది. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశను పరిచింది. మరోవైపు ఈ సినిమా డిజాస్టర్ అవ్వడం వలన మనస్థాపం చెందిన దర్శకుడు భావోద్వేగానికి గురవ్వడంతో పాటు తన కష్టానికి తగిన ఫలితం దక్కలేదని మీడియా ముందే చెప్పుతో కొట్టుకున్నారు. దీంతో ఈ మూవీ గురించి వైరల్ అయింది. అయితే వివాదాస్పదంగా మారిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక సన్ నెక్స్ట్‌లో ఈ చిత్రం అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. శ్యామ్ కుమార్ (సత్యరాజ్), పేరుగాంచిన మానసిక వైద్య నిపుణుడు. తన కొడుకు, కోడలు మరణించడంతో, మనవరాలు సుధ (మేఘన)ని అతను ప్రేమగా, జాగ్రత్తగా పెంచుకుంటున్నాడు. ఒక రోజు సుధ స్కూల్‌కు వెళ్లిన తర్వాత అదృశ్యమవుతుంది. దీంతో ఆందోళన చెందిన శ్యామ్ వెంటనే పోలీసులను సంప్రదిస్తాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తారు. అయితే, ఆ తర్వాత ఏం జరిగింది? సుధ అదృశ్యానికి గల కారణం ఏమిటి? ఈ ఊరిలోని రహస్యమైన వ్యక్తి రామ్ (వశిష్ఠ ఎన్. సింహా) లేదా కుఖ్యాత లేడీ డాన్ వాకిలి పద్మ (ఉదయభాను)కు ఈ ఘటనతో ఏదైనా సంబంధం ఉందా? వీరిద్దరూ డబ్బు కోసం చేస్తున్న రహస్య, అక్రమ వ్యవహారాలు ఏమిటి? సుధ మిస్సింగ్ కేసులో దాగిన నిజాలు ఏమిటి? శ్యామ్ తన మానసిక నైపుణ్యాన్ని ఉపయోగించి ఈ కేసును ఛేదించగలిగాడా? లేక ఆ రహస్యం అలాగే మిగిలిపోయిందా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# తమిళ నటుడు సూరి, సుహాస్ సినిమా షూటింగ్‌లో ప్రమాదం.. సముద్రంలో పడవ బోల్తా..

ప్రముఖ తమిళ నటుడు సూరి మరియు తెలుగు నటుడు సుహాస్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'మండాడి' సినిమా షూటింగ్‌లో పెద్ద ప్రమాదం జరిగింది. తమిళనాడులోని రామనాథపురం జిల్లా, తొండి సముద్రతీర ప్రాంతంలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్న సమయంలో సాంకేతిక నిపుణులు ప్రయాణిస్తున్న పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పడవలో ఉన్న ఇద్దరు వ్యక్తులు నీట మునిగిపోయారు. అలాగే, సుమారు కోటి రూపాయల విలువైన కెమెరాలు, ఇతర సాంకేతిక సామాగ్రి పూర్తిగా ధ్వంసమై, నీటిలో మునిగిపోయాయి. దీంతో యూనిట్ సభ్యులు వెంటనే అప్రమత్తమై నీట మునిగిన ఇద్దరిని కాపాడటంతో ప్రాణనష్టం తప్పింది. నటులు సూరి, సుహాస్ ఈ సమయంలో పడవలో లేకపోవడం వల్ల సురక్షితంగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత వెట్రిమారన్ నిర్మాతగా, మాతిమారన్ పుగళేంధి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమా ద్విభాషా చిత్రంగా (తమిళం, తెలుగు) తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో సూరి హీరోగా నటిస్తుండగా.. సుహాస్ విలన్‌గా నటిస్తున్నాడు.



# జాక్వెలిన్ ఫెర్నాండేజ్ అందం చూడతరమా..? ఫ్యాషన్ వీక్‌లో మెరుపులు



గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ ఇండియావైడ్‌గా సూపర్ క్రేజ్ సంపాదించుకున్న భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఎప్పటికప్పుడు కొత్త కొత్త లుక్స్‌లో కనిపిస్తూ సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది. లండన్ ఫ్యాషన్ వీక్ అనామిక ఖన్నా షోలో హొయలు పోతూ కెమెరాకు ఫోజులిచ్చిన జాక్వెలిన్ ఫెర్నాండేజ్ తాజాగా మరో ఈవెంట్‌లో తళుక్కున మెరిసింది. ఈసారి పారిస్ ప్యాషన్ వీక్ 2025లో బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో సందడి చేసింది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వేలాడుతున్న హియర్ రింగ్స్‌తో చేతిలో హ్యాండ్ పర్స్ పట్టుకొని లైటింగ్స్ మధ్య హొయలు పోతూ కెమెరాలకు ఫోజులిచ్చింది. బ్లాక్ డ్రెస్‌లో నక్షత్రంలా మెరిసిపోతూ కుర్రకారు మతులు పోగొడుతోంది. కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్ సినిమాలతో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న జాక్వెలిన్ త్వరలో తెలుగులో ఓ సినిమా చేసేందుకు రెడీ అవుతుందంటూ సోషల్ మీడియాలో ఓ వార్త హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ భామ టాలీవుడ్ డైరెక్టర్‌తో ఫీ మేల్ సెంట్రిక్ సబ్జెక్టుతో ఓ సినిమా చేసేందుకు రెడీ అయిందని తెలుస్తుండగా.. దీనిపై రానున్న రోజుల్లో ఏమైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.

# డ్యూడ్ 'సింగారి చిన్నదాని' గురించి విన్నావా?




తమిళ డబ్బింగ్ చిత్రాల ద్వారా ప్రదీప్ రంగనాథన్ టాలీవుడ్‌కు దగ్గరయ్యాడు. ఈ క్రమంలోనే లవ్‌టుడే, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ చిత్రాలతో మెప్పించాడు. అయితే, ఆయన తాజాగా డ్యూడ్ అనే కొత్త సినిమాతో వస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ నుంచి మరో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. దర్శకుడు కీర్తీశ్వరన్ తెరకెక్కిస్తున్నారు. ప్రేమలు సినిమాతో గుర్తింపు పొందిన మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. సంగీతం సాయి అభ్యంకర్ అందిస్తున్నారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 17న ఈ చిత్రం విడుదల కానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613